# TAM పత్రిక


OCTOBER 2017 VOLUME: 1 ISSUE: 10

## దసరా & దీపావళి శుభాకాంక్షలతో


హరాయ నమః (కథ) 12

ఉషోదయం (కథ) 25

అన్నదాత 33


## మేరీలాండ్ తెలుగు సంఘం పత్రిక

# ADVISORY BOARD


Dr. Yadla Hema Prasad


Dr. Narisetti Innaiah


Mr. J Subbarayudu


Smt. Rajashree Pakala


Mr. Meer Abdullah

# BOARD OF DIRECTORS


Venkat Yarram - Chairman


Suresh Geda


Archana Kathi


Sri Chaparala - Secretary


Ramki Komakula


Venkat Naraharisetty


Suma Donga


Jgadish Ganapathinedi

# EXECUTIVE COMMITTEE


Subbu Sista - President


Srinivas Kukatla
Founder/Previous President


Anitha Muthoju
Vice President



Srini Samineni
Convener


Murali Batchu
General Secretary


Venkat Kukatla
Jt. Secretary


Srini Dama
Treasurer


Kiran Velivelli
Jt. Treasurer

# TAM పత్రిక

October- 2017


ప్రధాన సంపాదకులు

Editor in Chief

**రాజశేఖర్ చెరుకూరి**

నిర్వాహక సంపాదకులు

**శ్రీనివాసరావు దామా**



The opinions expressed in TAM Patrika belong to the individual authors & do not necessarily reflect those of TAM or The Editorial Board.



TAM Patrika
Telugu Association of Maryland
Phone: 410-562-1874
tampatrika@tamaryland.org


## ... విషయ సూచిక ...


| | |
|---|---|
| అధ్యక్షుని సందేశం | 4 |
| సంపాదకీయం | 5 |
| దండాల్లయ్యా ఉండ్రాళ్ళయ్యా | 6 |
| హరాయ నమః (కథ) | 12 |
| TAM వేసవి సందడి | 18 |
| ఉషోదయం (కథ) | 25 |
| అన్నదాత | 33 |
| TAM వంటిల్లు | 38 |
| TAM Crossword | 41 |

# Telugu Association of Maryland

## మేరీలాండ్ తెలుగు సంఘం

## అధ్యక్షుని సందేశం



"ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని ... నిలుపరా నీ జాతి నిండు గౌరవమును.." అన్న గురజాడ వారి అక్షర లక్షలను స్ఫూర్తిగా తీసుకుని వివిధ రంగాల్లో మేరీలాండ్ లో స్థిరపడిన తెలుగు వారందరికీ అండదండగా నిలిచి రాబోయే రోజుల్లో TAM నిర్వహించబోయే సాంస్కృతిక, క్రీడ మరియు వినోదపరమైన కార్యక్రమాలకు తెలుగు వారందరూ ప్రాంతీయ విభేదాలకు అతీతంగా, తెలుగు జాతి ఐక్యతే ప్రధాన ధ్యేయంగా తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

TAM సంస్థకు సారధ్యం వహించే అవకాశం నా అదృష్టంగా భావిస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన మా TAM మిత్రులందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉప్పెనలాంటి ఉత్సాహంతో ఉద్యమమై నడిచే మా TAM సభ్యుల సహాయ సహకారాలతో, ధృఢమైన ఆత్మ విశ్వాసంతో, అత్యంత విధేయతతో, నా తోటి కార్య నిర్వాహక సభ్యులతో ఈ సంస్థని ముందుకు తీసుకెళ్ళటానికి మనసా వాచా కట్టుబడి పనిచేస్తానని వాగ్దానం చేస్తున్నాను. చేయి చేయి కలిపి, తెలుగు ప్రజలకు సహాయ సహకారాలు అందించడమే లక్ష్యం గా కల TAM ప్రణాళిక దిశగా ఒక్కొక అడుగు ముందుకు వేస్తాము. ఈ కార్య సాధనలో నేను, నా తోటి సభ్యులు అత్యంత పారదర్శకంగా పనిచేస్తామని, సంఘంలోని వారందరికీ జవాబుదారీగా వ్యవహరిస్తామని మనస్ఫూర్ధిగా తెలియజేస్తున్నాను. తెలుగుదనాన్ని పెంపొందించే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడానికి, TAM సంస్థని మరింత ముందుకు తీసుకెళ్ళే సదుద్దేశంతో స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా మేరీలాండ్ తెలుగు మిత్రులకు ఆహ్వానం పలుకుతున్నాను.

తెలుగు సాంస్కృతిక సంస్థ కున్న అనుబంధాన్ని మరియు నా శక్తి సామర్ధ్యాలను దృష్టిలో పెట్టుకుని నాకు అందించిన ఈ బాధ్యతను అందరూ మెచ్చేలా సమర్ధవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తూ, మీ సూచనలతో తెలుగు వారి ఆశయాలకు మెరుగులు దిద్ది, తెలుగు వారందరినీ ఒక వసుధైక కుటుంబంగా నిలపడానికి, TAM సంస్థను మరింత పటిష్ట పరచడానికి మీ సహాయ సహకారాలు ఆశిస్తున్నాను..

కదలి రండి, కలిసి రండి TAM ఆశయ సాధనలో భాగం కండి !! జై భారత్ !!



**మీ భవదీయుడు..సుబ్బు శిష్ఠ**

**President - మేరీలాండ్ తెలుగు సంఘం**


**Subbu Sista**
President
**Srinivas Kukatla**
Founder/Previous President
**Anitha Muthoju**
Vice President
**Srinivas Samineni**
Convener
**Murali Batchu**
General Secretary
**Venkat Kukatla**
Jt. Secretary
**Srinivas Dama**
Treasurer
**Kiran Velivelli**
Jt. Treasurer
**Rajasekhar Cherukuri**
Chair - TAM Patrika
**G. Rakesh Madhav**
Chair - Cultural
**Rajasekhar Yaramala**
Chair - By-Laws
**Bhagath Yarlagadda**
Chair - Food Committee
**Kondal Nookala**
Chair - Community Services
**Srujana Nadella**
Chair - Decoration/Stage
**Kalyani SunkiReddy**
Chair - Event Management
**Kotla Tippareddy**
Chair - Sports
**Vamshi Reddy Ingu**
Chair - Public Relations
**Vijay Aluru**
Chair - Awards Committee
**Prasad Cherekar**
Chair - Social Media
**Kiran Talluri**
Chair - Election Committee
**Sujatha**
Chair - Holiday Camp
**Janaki**
Chair - Immigration
**Sombabu Mullapudi**
Chair - Membership
**Udaya Mugada**
Chair - Publicity/Marketing

# సంపాదకీయం



## శిక్షణ .. క్రమశిక్షణ

పిల్లల్ని "అది చేయకు...ఇది చేయకు" అని పెద్ద వాళ్ళు తరచు చెప్పడం చూస్తూనే ఉంటాం...చూడటమేమిటి...చేస్తూనే ఉంటాం. చిన్న పిల్లలు తప్పు చేస్తే సరిదిద్దడం మంచిదే..కానీ ప్రతి పనీ “ఇలాగే చెయ్యాలి” అని ఆంక్షలు పెట్టడం కరెక్టు కాదు. అప్పుడప్పుడు కొన్ని పనులు వారు చేయదల్చుకున్న విధానంలో చెయ్యనిస్తేనే వారిలోని సృజన బయటపడుతుంది. వారు తప్పు చేసినా పర్లేదు. తప్పు చేయకముందు మనం సరిదిద్దడానికి ప్రయత్నించడం కంటే..తప్పు జరిగాక ఎలా చేస్తే సరైన విధానమో వారికి తెలియజేస్తే దాని నుండి త్వరగా నేర్చుకుంటారు. ఒక్కసారి మన గతాన్ని స్మరించుకుంటే మనం జీవితంలో నేర్చుకునేది ఎక్కువగా మనం చేసిన తప్పుల నుండే అని మనకు తెలుస్తుంది.

అలాగే పిల్లలను క్రమశిక్షణ పేరిట చాలా మంది తల్లిదండ్రులు ప్రతిదీ టైం టేబుల్ వేసి మరీ చదివిస్తుంటారు. దీని వెనక తల్లిదండ్రుల ఉద్దేశం మంచిదే కావొచ్చు. కానీ ఈ విధానం మరీ శ్రుతి మించితే, ఈ విధానంలో పెరిగిన పిల్లలు పెద్దయ్యాక ప్రతిదీ ఒక లెక్క ప్రకారం మాత్రమే జరగాలనే మానసిక స్థిరత్వంతో ఉంటారు. ఎదుటి వారు, ముఖ్యంగా జీవిత భాగస్వామికి ఇలాంటి అలవాటు లేకుండా బిందాస్ మనస్తత్వంతో ఉంటే చాలా ఇబ్బంది పడతారు. కాబట్టి అప్పుడప్పుడూ లేదా వారానికి ఒక రోజు అనుకుని వాళ్ళ ఇష్టానికి ప్రవర్తించే విధంగా కొంచెం స్వేచ్ఛ ఇస్తే మంచిది. దీని వల్ల వాళ్ళకు మిగిలిన రోజుల్లో ఏదో డిసిప్లీన్‌తో తెగ ఇబ్బంది పడ్డామన్న భావన కూడా కొంచెం దూరం అవుతుంది. అలాగే ఆనందించడానికి వాళ్ళకీ ఒక రోజు ఉందని సర్దుకుపోయే మనస్తత్వం అలవడుతుంది. ఈ రోజున పిల్లల చదువుల విషయంలో ఎంత పోటీ పెరిగిపోయిందో చూస్తూనే ఉన్నాం. కాబట్టి వాళ్ళని ప్రొద్దస్తమానం ఎంజాయ్ చెయ్యమని చెప్పలేము. అలాగని క్రమశిక్షణ పేరిట యంత్రాల్లా వారిని తయారు చేయకుండా కొంత వెసులుబాటు కల్పిస్తూ పెంచితే మంచిది...వాళ్లకీ..మనకీను..


మీ..రాజశేఖర్ చెరుకూరి

ఎడిటర్, TAM పత్రిక

# దండాలయ్యా ..ఉండ్రాళ్లయ్యా...

బొజ్జ గణపయ్య అంటే పిల్లలకీ పెద్దలకీ ఎంతో ప్రీతి. ఉండ్రాళ్ళు, కుడుములు, పాయసం వగైరాలతో పిల్లలకు నోరూరిస్తే...విఘ్నాలను దూరం చేసే మహిమగా పెద్దలకు గోచరిస్తాడు. ఇక ఇంటిల్లిపాదినీ ఆనందింపచేసే ఈ పండుగ వేడుకలో భాగంగా..తమ చిట్టి చేతులతో మట్టి వినాయకుడిని తయారు చేసే ఉత్సాహవంతమైన కార్యక్రమం TAM వారు తలపెట్టారు. గత రెండు సంవత్సరాలుగా దిగ్విజయంగా జరుపుతున్న ఈ కార్యక్రమం ఈ యేడాది కూడా మేరీలాండ్ లోని రెండు ప్రాంతాల్లో (గైతర్స్ బర్గ్, ఎల్లికాట్ సిటి) జరపడం జరిగింది. ఎప్పటిలాగే చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం ఆసాంతం ఆస్వాదించారు. ఇండియా నుంచి వచ్చిన కొంత మంది అమ్మమ్మలు, తాతయ్యలు కూడా ఈ కార్యక్రమంలో తమ మనవళ్ళు, మనవరాళ్ళతో ఉత్సాహంగా పాల్గొని TAM వారి ఏర్పాట్లను మెచ్చుకున్నారు. దాదాపు 150 మంది పిల్లలు పాల్గొన్న ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి కృషి చేసిన వారిలో ముఖ్యులు అనిత ముత్తోజు, మురళి బచ్చు, శ్రీనివాస్ పిగిలం, శ్రీనివాస్ సామినేని, కృష్ణ కూకట్ల, వంశి గంధం మరియు TAM ప్రెసిడెంట్ సుబ్బు శిస్ట. ఈ కార్యక్రమానికి వేదికను TAM వ్యవస్థాపకుడు శ్రీనివాస్ కూకట్ల సమకూర్చారు.
















TAM
స్వాగతం!
సుస్వాగతం!!
Maryland













# Our Proud Sponsors


Paradise Indian Cuisine

*Where Flavors Come First !*

Phone us @ (410) 594 9600

## Paradise Indian Cuisine

1660 Whitehead CT,
Gwynn Oak, MD 21207
Phone: 410.594.9600 | 410.594.0650
EMail: paradisemaryland@gmail.com
www.paradisemaryland.com

8000 Locust Mill St.
Ellicott City, MD 21043
Phone: 410.203.1115
EMail: info@paradiseellicottcity.com
www.paradiseellicottcity.com

issi

CMMI Level 3 — ISO 9001:2008 — ISO 27001 Certified

## International Software Systems Inc.

7337 Hanover Pkwy Suite #A, Greenbelt, MD 20770
**Phone:** 301.982.9700
**Fax:** 301.982.0500
**Toll free:** 1.877.982.ISSI
http://www.issi-software.com

# Our Proud Sponsors



- ✓ Health Information Technology
- ✓ Software Engineering
- ✓ Data Management
- ✓ Cloud Engineering
- ✓ Identity and Access Management

**Chags Health Information Technology, LLC (C-HIT)**

**Address:** 10500 Little Patuxent Pkwy, Suite 400, 430 Columbia, MD 21044

**Phone:** 1 (301) 850-0630 | **Fax:** 1 (844) 248-9994

www.chitinc.com

క థ

ఫిక్షన్

# హరాయ నమః

-రవి కొప్పరపు



మౌంట్ కైలాస్...హిమాలయాల్లో మానస సరోవరానికి దగ్గర్లో ఉన్న పర్వతం.. దాదాపు ఆరున్నర కిలోమీటర్ల ఎత్తు. చైనా దేశ పరిధిలో ఉంది. అనేక మతాలకు ఆ పర్వతం చాలా పవిత్రమైనది. హిందూ మతం ప్రకారం ఆ కైలాస పర్వతం మీద మహా శివుడు, తన అర్ధాంగి పార్వతి దేవితో సహా నిరంతరమైన ధ్యానముద్రలో ఉంటాడని నమ్మకం. దాదాపు నాలుగు వేల ఏళ్ళ పురాతనమైన టావోయిస్టు మత నమ్మకం ప్రకారం, ఒక ఉన్నతమైన లోకం నుంచి దిగి వచ్చిన దివ్యదేహం ఆ పర్వతం మీద వుందని, ఎవ్వరూ ఆ ప్రదేశాన్ని భంగపరచకూడదని చెప్తారు.

నమ్మకాలెలా ఉన్నా, ఇప్పటివరకు ఆ పర్వతారోహణ ఎవ్వరూ చెయ్యలేదు. చెయ్యలేక కాదు. ఎన్నో వందల సంవత్సరాల క్రితం ఒక బౌద్ధ సన్యాసి ఆ కైలాస పర్వత శిఖరానికి చేరుకున్నాడని చెప్తూంటారు కాని, దానికి సరైన ఆధారాలు లేవు. ఇప్పుడు ఆ పర్వతం అధిరోహించడం చట్టవిరుద్ధం. రకరకాల మతాల మనోభావాలు దెబ్బ తింటాయని. ఈ చట్టం రాకమునుపు, అంటే దాదాపు వందేళ్ళ క్రితం ఎవరో ఎక్కడానికి ప్రయత్నించారు కాని, ఏవో కారణాల చేత కుదర్లేదు.  ఆ తరువాత కూడా ప్రయత్నాలు చేసారు. ఎందుకో ఎవ్వరి వల్ల కాలేదు. కుదిరినా, అలా వెళ్ళాము అని చెప్పడానికి ఎవరూ తిరిగి రాలేదు. ఇప్పుడు ఎక్కడం కుదరదు, పోలీసు పహార పటిష్టంగా వుంది.

కాని కొద్ది రోజుల క్రితం ఒక వార్త వచ్చింది. ఎవరో నలుగురు సాహసికులు, పోలీసుల కళ్ళుగప్పి ఆ పర్వతం ఎక్కడానికి వెళ్ళారని, కాని మంచు తుఫాను వల్ల పైన చిక్కుకు పోయారని. పోలీసులు హెలికాప్టర్ల సహాయంతో వాళ్ళు ఎక్కడ వున్నారో కనుక్కున్నారు. అదృష్టం ఏంటంటే, వాళ్ళకి ఒక గుహ దొరికింది. పర్వత శిఖరానికి ఒక వెయ్యి అడుగుల కింద వుంది. దాంట్లో తల దాచుకున్నారు. కిందకి తీసుకు రావడానికి కనీసం రెండు రోజులు పడుతుంది. ఈ లోపల ఆహారం, నీళ్ళు, దుప్పట్లు లాంటివి డ్రోన్ల సహాయంతో అక్కడికి పంపించారు. ఆక్సిజన్ ట్యాంకులు కూడా పంపారు, ఆ ఎత్తులో ఆక్సిజన్ తక్కువ కాబట్టి.

ఆ నలుగురు బిక్కు, బిక్కు మని ఆ గుహలోనే తల దాచుకున్నారు. మొదటి రోజు రాత్రి గుహ ఎంత లోపల ఉందోనని చూడడానికి వెళ్ళారు. అక్కడ కూర్చుని చేసేదేముంది? కిందకి వెళితే ఎలాగు ఏదో ఒక కేసు వుంటుంది, పర్మిషను లేకుండా పర్వతం ఎక్కినందుకు. కనీసం విలువైనదేదైనా దొరికితే దాన్ని చూపించి శిక్ష తగ్గించుకోవచ్చు. ఇంత దూరం ఎవరూ రాలేదు కదా. ఒకరిని మాత్రం గుహ దగ్గర వుండమని, మిగతా వాళ్ళు లోపలికి వెళ్ళారు.

వాళ్ళ దగ్గరున్న టార్చి లైట్లు తీసుకొని ఒక ఇరవై నిముషాలు దూరం వెళ్ళిన తరువాత, గుహ ఇంకా వెడల్పైంది. ఇంతలో ఒకతను టార్చిలైటు తీసుకొని గుహ గోడలని పరీక్షగా చూశాడు. ఏవో రాతలు. రాతలనడం కంటే బొమ్మలనడమే కరెక్టు. చెక్కి వున్నాయి. ఏదో ఈజిప్టు పిరమిడ్లలో  ఉన్నవాటిలాగ. వాళ్ళకర్థం కాలేదు. అసలు ఇంత వరకు ఎవరూ రాలేదు, ఇదేంటి ఇంత ఎత్తులో? అలా గోడలని చూస్తూ ముందుకు వెళ్ళారు. కొంత దూరమెళ్ళి ఠక్కున ఆగి పోయారు. గుహ అంతం అయ్యింది. కాని తమ ముందు వున్నదాన్ని చూసి నడవలేక, బిగుసుకుపోయారు. ఎవరు ముందుకు వెళ్ళాలో తెలియక ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు. అందులో ఉన్న ఒక పాతికేళ్ళ అమ్మాయి, కొంచెం ధైర్యం చేసి మెల్లగా ముందుకు వెళ్ళింది.

ఎదురుగా ఒక చదునైన పెద్ద బండరాయి  దాదాపు 12 అడుగులుంటుంది. ఆ బండరాయిమీద, కోడి గుడ్డు ఆకారంలో అంతే పొడుగు, వెడల్పు ఉన్న ఇంకో రాయిలాంటిది వుంది. చాలా మంచు కప్పబడి వుంది కాని వాళ్ళ టార్చిలైట్ల నుంచి వచ్చే కాంతి పడి, నారింజ రంగులో మెరుస్తోంది. మంచు తియ్యడానికి ప్రయత్నిస్తే గట్టిగా వుంది. రాయి మీద రక రకాల బొమ్మలు చెక్కబడి ఉన్నాయి. తేరుకున్న తరువాత ఆ రాయిని కదిలించాలని చూసినా కుదర్లేదు. ఇంక ఏమీ చెయ్యలేక వెనుతిరిగి వచ్చారు.

అక్కడ చూసినవి, ఫోన్లలో రికార్డు చేసుకున్నవి, చర్చించుకున్నారు. ఇంత అమూల్యమైన ఆవిష్కరణ తప్పకుండా ప్రభుత్వాలకి కావాలి. కాబట్టి ఇది తమకి కూడా ఉపయోగం. భోజనాలు చేసి ఆ రాత్రికి పడుకున్నారు. ఉదయాన్నే తమని రక్షించడానికి ఎవరైనా రావచ్చు. కాని దురదృష్టవశాత్తు అదే ఆఖరి నిద్ర వారికి.

ఉదయం నిద్ర లేచిన తరువాత, కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్ళినప్పుడు, హిమపాతం వల్ల అందరూ కొట్టుకుపోయారు. వారికి సంబంధించిన వస్తువులు గుహ లోపలే వున్నాయి కాని, గుహ ద్వారం మూసుకుపోయింది. రెండు రోజుల తరువాత సహాయ బృందాలు గుహ వున్న ప్రదేశానికి చేరుకున్నారు, కాని చిందర వందరగా వున్న కొన్ని సామాన్లు తప్ప ఏమీ దొరకలేదు. అన్ని వార్తల్లో ఈ విషాదాంతం గురుంచి చెప్పారు. ఆ పర్వతం ఎక్కడం నిషిద్ధమైనా, వినకుండా ఎక్కితే ఏం జరుగుతుందో ప్రభుత్వాలు ఈ సంఘటన ఒక ఉదాహరణగా చూపించాయి. ఇప్పుడు ఇంకా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసారు. నిఘా పెట్టారు. అప్పుడప్పుడూ స్థానికులు పెద్ద, పెద్ద హెలికాప్టర్లు, విమానాల్లాంటివి చూస్తుంటారు ఆ పర్వతం దగ్గర. అవన్నీ పహారా కోసమని సరిపెట్టుకున్నారు. కాని విషయం తెలిసినా, వాళ్ళకి కాని, ప్రపంచంలో వున్నవాళ్ళకి కాని ముందు జరిగేదాని నుంచి తప్పించుకునే అవకాశం లేదు. అప్పటికే ఆలశ్యం అయిపోయింది.

★ ★ ★ ★

"ఈ రాతి ముద్ర మొహెంజదారో శిథిలాల్లో బయటపడింది. సింధు లోయ నాగరికత అత్యున్నత సమయంలో ఉన్నప్పుడు, అంటే క్రీ. పూ. 2300 - 2100 మధ్యలో తయారుచేయబడింది. అంటే దీని వయస్సు సుమారు నాలుగు వేల సంవత్సరాల పైమాటే. ఈ గుర్తు చూడండి, ఒక మనుష్యాకారం తల మీద కొమ్ములు, చేతిలో పాము పట్టుకొని, పద్మాసనంలో కూర్చున్నట్టు వుంది. నుదుటి నుంచి కాంతి వస్తున్నట్టు చిత్రణ. ఇంకో ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే, క్రీ. పూ. 200 సంవత్సరంలో, అంటే సింధు లోయ నాగరికత అంతరించిపోయిన 2000 సంవత్సరాల తరువాత, డెన్మార్కులో మళ్ళీ ఇలాంటి రాతి ముద్ర దొరికింది." ప్రొఫెసర్ మాణిక్ బాలి చెప్తున్నాడు.

"అంటే శివుడి గురుంచి మొదటి ప్రస్తావన సింధులోయ నాగరికతలో మొదలయ్యి, రెండు వేల సంవత్సారాల తరువాత యూరపులో డెన్మార్కు దాకా వెళ్ళిందా?" ఎవరిదో ప్రశ్న.

"మనకు తెలిసినంత వరకు అంతే, ముందు సింధులోయలో శివుడిని పూజించినట్టుగా ఆధారాలున్నాయి. కాని క్రీ. పూ 5200 సంవత్సరంలో, అంటే ఇప్పటినుంచి దాదాపు ఏడువేల సంవత్సారాల ముందు ఇలాంటి చిత్రణ వున్నట్టు సుమేరియన్ నాగరికతలో ఉంది. అంటే ఇప్పటి ఇరాక్, ఈజిప్టు ప్రాంతాలన్న మాట" చెప్పాడు మాణిక్ బాలి.

ఆ పెద్ద హాలులో ఒక్క సారిగా కలకలం.

"అంటే మీరు చెప్పేది ఏంటి? శివుడు గురుంచి ప్రస్తావన మొదట మన భారత దేశంలో మొదలవ్వలేదా?"

"ఖచ్చితంగా కాదు. మనుషులు ఆఫ్రికా, ఈజిప్టు, ఇరాక్, అఫ్ఘనిస్తాను మీదుగా మన భారతదేశంలోకి వచ్చారు. ఆ వస్తున్నప్పుడు వాళ్ళ ఆచారాలు, నమ్మకాలు తీసుకొచ్చారు. అలాగే మతపరమైన దేవుళ్ళని కూడా."

"మరి ఆ రాతి ముద్ర మీద రాసి వున్న లిపి ఏంటి? దానర్థం?"

"అది తర్జుమా చెయ్యడానికి సమయం పడుతుంది. ఇప్పటివరకు తెలిసిందేమిటంటే, శివుడిని ఎప్పటికీ నిరంతరమైన యోగ ధ్యానంలో వుంచాలిట. కాని ఇది ఎంతవరకు సరైనదో తెలియాలంటే దాని మీదా ఇంకా పరిశోధన చెయ్యాలి" అన్నాడు మాణిక్ బాలి.

"అందుకే ఈ సమావేశాన్ని ఇంక ముగించాలి. ప్రొఫెసరు గారికి టైము దొరకాలి కదా పరిశోధించడానికి. బాలి గారు, ఈ కాన్ఫరెన్సు వచ్చినందుకు ధన్యవాదాలు. మీలో ఎవ్వరికైనా ఇంకా ప్రశ్నలుంటే తరువాత అడగండి" అందరూ చప్పట్లు కొడుతున్నారు . తన ప్రసంగం అయ్యిన తరువాత, పోడియం నుండి కిందకి దిగి తన సీట్లో కూర్చున్నాడు మాణిక్. తరువాత వక్త ప్రసంగం మొదలవుతోంది. ఇంతలో మాణిక్ వెనకనుండి చిన్నగా చెవిలో మెల్లగా "ప్రొఫెసరు గారు, నేను చైనీసు ఇంటెలిజెన్స్ ఏజన్సీ నుండి వచ్చాను. మీతో కొంచెం మాట్లాడాలి. బయటకు వస్తారా?" అన్నాడు.

మాణిక్ చప్పున వెనక్కి తిరిగి చూసాడు. మాట్లాడినతను అప్పటికే లేచి డోరు దగ్గరికి వెళుతున్నాడు. మాణిక్ కూడా లేచి అతని వెనక వెళ్ళాడు.

బయటకొచ్చిన తరువాత, వచ్చినతను చెయ్యి చాచి, షేకాండిచ్చి, "నా పేరు వీచాంగ్ వాంగ్. కోర్ ఇంటెలిజన్సు ప్రాజెక్టు, చైనా ఇంటెలిజెన్సు. మీ పరిశోధనల్ని కొంత కాలం నుండి గమనిస్తున్నాము. ముందు మీరు ఈ కారెక్కండి, మాట్లాడుకుందాము"

మాణిక్ కి అనుమానం. ముక్కూ మొహం తెలియనతను, ఇక్కడ ఢిల్లీలో కాన్ఫరెన్సుకి వచ్చి కారెక్కమంటున్నాడు. నా గురుంచి ఆల్రెడీ తెలుసుకున్నాడు. పోలీసులని పిలవనా? నన్నెవడు కిడ్నాప్ చేస్తాడు? నా దగ్గర డబ్బులు లేవు, నేను చేసే పరిశోధన అతి కొద్ది మందికి తప్ప ఎవరికీ అర్థం కాదు. లక్ష ఆలోచనలు.

"మిమ్మల్ని కిడ్నాపే చెయ్యాలనుకుంటే ఇలాగ అడిగి మరీ చెయ్యము ప్రొఫెసరు గారు. మీరు పోలీసులని పిలవక్కర్లేదు. అదిగో, మీకు పోలీసు ఎస్కార్టు కూడా రెడీ గా వుంది. చూడండి"

కారు చుట్టూతా పోలీసుల వ్యాన్లు. వాటి నుండి పోలీసు లైట్లు మెరుస్తున్నాయి. అందరూ నాకోసం నిరీక్షిస్తున్నట్టు వుంది. కారు డోరు తీసుకొని నిల్చొనున్నాడు వచ్చినతను. ఏంచేద్దాం? ఇంక తప్పదనుకొని కారెక్కాడు మాణిక్. కూర్చోగానే పక్క సీట్లో ఎవరో వున్నారు. మిలటరీ డ్రెస్సు, తల మీద టోపి.

"హలో ప్రొఫెసర్, ఐ యాం జనరల్ సురీందర్ సింగ్. జస్ట్ జనరల్ సింగ్ అని పిలవండి చాలు. ముందు మనం బయల్దేరుదాము" అని డ్రైవర్ వైపు చూసాడు. కారు కదిలింది, దాంతో పాటే వెనక మందీ మార్బలం.

"మీరందరు ఎవరు? చైనీసు గవర్నమెంటుకి నాతో పనేంటి? నన్నెక్కడికి తీసుకెళ్తున్నారు?" గబగబా అడిగాడు మాణిక్

"ఆఖరి ప్రశ్నకి ముందు జవాబు చెప్తాను. మనం ఇప్పుడు హిమాలయాల్లోకి వెళ్తున్నాము"

నోరెళ్ళబెట్టాడు మాణిక్. "దే....దేనికి?"

జనరల్ సింగ్ గట్టిగా నిట్టూర్చి చెప్పడం మొదలెట్టారు "ప్రొఫెసర్ గారు, ఇందాక కాన్ ఫరెన్సులో మీరు రాతి ముద్ర మీద ఉన్న లిపి గురుంచి చెప్పారు. సింధులోయ నాగరికత కంటే ముందే శివుడి గురుంచి ప్రస్తావన ఇరాక్ ప్రాంతంలో ఏడు వేల సంవత్సరాల క్రితం వుందన్నారు. అప్పటి తాలూకా ఆధారాలేమైనా మీకు దొరికాయా?"

"లేదు. కేవలం వేరే చోట్ల రాతలని బట్టి ఇరాక్ ప్రాంతంలో వుండొచ్చని అనుకున్నాము" అని ఆగి, మళ్ళీ అందుకున్నాడు "అసలైనా దాని గురుంచి మీకెందుకండి? నన్నిప్పుడు హిమాలయాల్లోకి ఎందుకు తీసుకెళ్తున్నారు? అసలు నా సామాన్లు, అవీ..." అని ఇంకా ఏదో చెప్పబోతోంటే జనరల్ సింగ్ వెనక వున్న ట్రక్కు చూపిస్తూ "మీ ఆఫీసు లో వున్న మొత్తం సరంజామా, మీ ఇంట్లో వున్న బట్టలు, మీరు పెంచుకుంటున్న చిన్న చేప తో సహా ఆ వెనక ట్రక్కులో వున్నాయి."

మాణిక్ కి ఇంక ఏం చెప్పాలో అర్థం కాలేదు. జనరల్ సింగ్ మళ్ళీ మొదలెట్టారు " మీకు శివుడి గురుంచి ఆ ఏడువేల సంవత్సారాల క్రితం ఆధారాలు దొరకలేదని అన్నారు. కాని అంతకంటే ఇంకా పురాతన మైన, దాదాపు పది వేల సంవత్సరాల క్రితం నాడే శివుడి లాంటి భావం వున్న రాతి మీద బొమ్మలు వుంటే? మిమ్మల్ని ఇప్పుడు హిమాలయాల్లోకి తీసుకెళ్తోంది అందుకే" అర్థం కానట్టు మొహం మాణిక్ ది.

"సంవత్సరన్నర క్రితం మౌంట్ కైలాస్ పర్వతం పై ప్రాంతాన కొంతమంది చిక్కుకున్నారు. మీకు తెలిసే వుంటుంది, ఇంత వరకు ఎవరూ ఆ పర్వతం పైకి ఎక్కలేదు. వాతావరణం అనుకూలించక, వారిని రక్షించడానికి టైము పట్టింది. వారు అక్కడే ఒక గుహలో తలదాచుకొని వున్నప్పుడు, ఆ గుహలో వాళ్ళు ఒక అనూహ్యమైన వస్తువుని కనుక్కున్నారు. కాని దురదృష్టవశాత్తు, హిమ పాతం వల్ల అందరూ చనిపోయారు. వారి కోసం వెతకటానికి వెళ్ళిన బృందాలకి ఆ గుహ మూసుకుపోయుండడం కనిపించింది. అందులో చిక్కుకుపోయారేమో అని గుహ ద్వారం దగ్గర మంచుని తీసి లోపలికెళ్ళారు. అప్పుడే వాళ్ళకి ఒక అత్యంత పురాతనమైన బండరాయి, దాని మీద కోడి గుడ్డు ఆకారంలో వున్న ఇంకో బండరాయి కనిపించింది. అవన్నీ కిందికి తీసుకురావడం కంటే, ఆ గుహ దగ్గరే ఒక బేస్ క్యాంపు ఏర్పాటు చేసారు. ఇప్పుడు అక్కడ మాలాంటి మిలటరీ వాళ్ళు, మీ లాంటి పరిశోధకులు తప్ప ఎవ్వరికీ అనుమతి లేదు. వివిధ దేశాల సైంటిస్టులు వున్నారు కాబట్టి ఆయా దేశాల మిలటరీ కూడా వుంటుంది. మీతో పాటు ఇప్పుడు అక్కడ నేను కూడా వుంటాను."

ఇది జరుగుతూండగానే కారు ఎయిర్ పోర్టు దగ్గర ఆగింది. దిగగానే ముందర పెద్ద ఏయిర్ ప్లేను. మాణిక్ ని తీసుకొని ప్లేనులోకి వెళ్ళారు జనరల్ సింగ్. సీట్లలో కూర్చున్న తరువాత జనరల్ "పురాతన లిపి మీద మీకున్న ఎక్స్పర్టీసు మూలంగా మిమ్మల్ని తీసుకు రమ్మన్నారు. లోపల వున్న రాళ్ళ మీద, ఆ గుహ గోడల మీద బొమ్మలున్నాయి. మీరు వాటిని డీకోడ్ చెయ్యాలి".

మాణిక్ తలూపాడు, కిటికీ లోంచి బయట చూస్తే అప్పుడే ప్లేన్ రన్ వే మీద స్పీడుగా వెళ్తోంది. కళ్ళు మూసుకొని ఆలోచనలోకి వెళ్ళాడు.

★ ★ ★ ★

"వీరు ప్రొఫెసరు మాణిక్ బాలి. వీరు ప్రొఫెసరు షామెంగ్ పెంగ్, పురావస్తు శాస్త్రవేత్త. ఈయనే ఇక్కడ టీం లీడరు. మీరు, ఈయన కలిసి పని చెయ్యాలి" అని ఒకరికొకర్ని పరిచయం చేశారు జనరల్ సింగ్. అప్పటికే బేస్ క్యాంపులోకి వచ్చారు అందరూ. చేతులు కలుపుకున్నాక, పెంగ్ అడిగారు "ఇంక గుహ లోకి వెళ్దామా?"

గుహ లోపల లైట్లు కాంతివంతంగా వున్నాయి. కాని వాటి నుండి వేడి రావట్లేదు. ఇవేవో స్పెషల్ లైట్లు అనుకుంటా, వేడి రాకపోవడం మంచిదే. లేదంటే మంచు కరిగి పోయి అంతా కొట్టుకుపోతుంది. మాణిక్ గుహ లోపల నడుస్తూ చుట్టూ చూస్తున్నాడు. గోడ మీద రాతలేవో కనిపించాయి. ఒక చోట ఆగి పరీక్షగా చూస్తున్నాడు. పెంగ్, జనరల్ సింగ్ ఇద్దరూ మాణిక్ దగ్గరికి వచ్చి ఆగారు.

"ఈ గోడ మీద బొమ్మలు సుమేరియన్ నాగరికత, అదే ప్రాచీన ఇరాక్ ప్రాంతంలో వున్న లిపి లాగ వుంది. కాని కరెక్టుగా అది కాదు. పోలికలు వున్నాయి"

"అది మీరు చదవగలరా?" అడిగారు జనరల్.

"ఆ..అంటే...కొంచెం దగ్గరగా చూస్తే..." అని తనలో గొణుక్కుంటూ పరీక్షగా చూశాడు మాణిక్.

కొంచెం సేపు చూసి "ఇదేదో జరిగిన సంఘటనల వర్ణన లాగ వుంది. ఈ రేఖలు చూసారు కదా? ఇది ఆకాశంలోనుండి వచ్చినట్టుగా వున్నాయి. అంటే కాంతి అన్నమాట. కింద పుల్లలు లాగా వుంది మనుషులు. అందరూ పైకి చూస్తున్నారు, ఎవరి కోసమో...కాని..." అని ఆగి, పక్క బొమ్మల్ని చూసాడు.

"ఎవరో వచ్చారు పై నుండి. ఈ గుర్తు కొంచెం తేడాగా వుంది. కొన్ని నాగరికతల్లో ఇది దేవుడికి సంకేతం, ఇంకొన్నిట్లో వినాశనానికి. వచ్చినప్పుడు అందరూ ఆనందం గా వున్నట్టున్నారు. చేతులు పైకెత్తి వున్నారు చూశారు కదా."

పెంగ్ ముందుకొచ్చి " అదే చెప్పబోతున్నా...నాతో రండి" అని ముందుకు కదిలాడు. ఒక పది నిమిషాలు నడిచిన తరువాత సెక్యూరిటి వాళ్ళు ఒక డజను మంది కనబడ్డారు. వాళ్ళను దాటిన తరువాత లైట్ల వెలుగులో, దేదీప్యమానంగా నారింజ రంగులో మెరుస్తున్న కోడి గుడ్డు ఆకారంలో ఒక పెద్ద రాయి, ఇంకో చదునైన రాయి మీద కనబడింది...దాని చుట్టూ తెల్లటి ముసుగుల డ్రెస్ వేసుకున్న కొందరు ఏవో పరీక్షలు చేస్తున్నారు. చుట్టూతా ఏవో మెషీన్లు, కంప్యూటర్లు రకరకాల శబ్దాలు చేస్తున్నాయి. మాణిక్, పెంగ్, జనరల్ సింగ్ ఆ పెద్ద బండ రాయి దగ్గరికి రాబోయారు. ఇంతలో ఎవరో సెక్యూరిటి అతను వాళ్ళని ఆపి, ఆ తెల్ల ముసుగు డ్రెస్సు వేసుకోమన్నాడు. వాళ్ళు అది వేసుకున్నాక, పెంగ్ ఆ రాయిని చూపిస్తూ, "ఈ రాతి చుట్టూ కొన్ని అస్థి పంజరాలు దొరికాయి...అవి బాగా పాడుపడిపోయి ఉన్నాయి...కార్బన్ డేటింగ్ చేసి చూస్తే అవి కనీసం పది వేల సంవత్సరాల క్రితంవని తెలిసింది. ఈ నారింజ రంగు ఉన్న రాయి కూడా దాదాపు అంతే వయస్సు. దీన్ని బట్టి ఈ పర్వతం మీదకి ఎప్పుడో మనుషులు వచ్చారని తెలుస్తోంది."

మాణిక్ ఆలోచిస్తూ "హిమాలయ పర్వతాలు ఎత్తు కొంచెం, కొంచెంగా పెరుగుతూ వుంది...వేల సంవత్సరాల క్రితం ఈ కైలాస పర్వతం ఎత్తు కొంచెం తక్కువ వుండేది...అందుకే మనుషులు ఇక్కడికి రావడం సాధ్యమైందేమో. అసలు ఇంత ఎత్తుకి ఎందుకు వచ్చారు? ఆ గోడల మీద ఉన్న బొమ్మలని బట్టి చూస్తే ఎక్కడో యూరపు, ఆఫ్రికా ప్రాంతాలలో నివసించినట్టు వుంది...అక్కడి వాళ్ళు ఇంత దూరం రావడానికి కారణమేమిటి? "...అని ఆ కోడి గుడ్డు రాయి వంక చూస్తూ, "ఈ రాతి మీద కూడా కొన్ని బొమ్మలు వున్నాయి.." అని వంగి చూశాడు...అక్కడ కూడా

పద్మాసనం వేసి కూర్చునున్న బొమ్మ ఒకటి కనబడింది. నుదుటి నుంచి కాంతి రేఖలు, చుట్టూత మనుషుల్ని పోలిన ఆకారాలు, చుట్టూతా ఏవో గీతలు. దాని పక్కనే ఇంకో బొమ్మ: కోడి గుడ్డు రూపంలో చెక్కబడి వుంది. దాంట్లో ఇంకో మనిషి ఆకారం.

ఇంతలో పెంగ్ దగ్గరికి ఎవరో వచ్చి ఏదో చెప్పారు. అతను హడావిడిగా వాళ్ళతో పాటు వెళ్ళి కంప్యూటరు ముందు కూర్చున్నాడు. జనరల్ సింగ్ పెంగ్ దగ్గరికి వెళ్ళి ఏమైందని అడిగారు. "మా స్కానింగులో ఈ కోడి గుడ్డు రాయి లోపల ఏడు, ఎనిమిది అడుగుల పొడవున్న ఆకారం కనిపించింది...అస్థి పంజరం కాదు. స్కానింగ్ డైరెక్షను మార్చినా సరిగ్గా తెలియట్లేదు. ఇప్పుడు ఈ రాయిని కొంచెం కోసి లోపల చూడాలి. దానికి ఏర్పాట్లు చేస్తున్నాము" అని పెంగ్ చెప్పారు.

మాణిక్ ని ఆ కోడి గుడ్డు ఆకారం దగ్గర నుంచి తప్పుకోమని వాళ్ళు మొదలు పెట్టారు. జనరల్ సింగ్, మాణిక్ కి జరిగింది చెప్పారు. అతను కొంచెం అసహనం గా కదిలి "ఆ రాతి మీద బొమ్మలు నేను ఇంకా అర్థం చేసుకోలేదు. ఇప్పుడు దానిని కొయ్యడం అంత మంచిది కాదేమోననిపిస్తోంది". జనరల్ సింగ్ గట్టిగా నిట్టూర్చారు. మాణిక్ చుట్టూ చూస్తూ తీక్షణంగా ఆలోచిస్తున్నాడు...అంత దూరం నుండి ఇక్కడికి మనుషులు అప్పట్లో ఎందుకు వచ్చారు? అదీను ఈ రాయి దగ్గరికే ఎందుకు? బొమ్మల్లో చూస్తున్నదాన్ని బట్టి వాళ్ళు శివుడి లాంటి ఆకారాన్ని పూజిస్తున్నారని తెలుస్తోంది...మరి ఈ రాయి ప్రాముఖ్యత ఏమిటి?...ఏదో లింకు ఉంది...ఏమిటది...

పెంగ్, అతని మనుషులు ఒక సన్నని కటింగ్ మషీనుతో రాయిని కొయ్యడం మొదలు పెట్టారు...అందరిలోను ఉత్కంఠ..కొంచెం కోసిన తరువాత పెంగ్ అందరితో " ఇది రాయి కాదు, ఆంబర్ (స్ఫటికం)...పైన గట్టిగా వుంది కాని, లోపల మెత్తగా వుండొచ్చు...జాగ్రత్తగా కొయ్యండి" అన్నారు. కోసే కొద్దీ లోపల ఏమున్నదో కొంచెం స్పష్టమవుతోంది. మొదట, చూసిన వాళ్ళకి అర్థం కాలేదు. కాని కోసే కొద్దీ చాలా స్పష్టమయ్యింది..

అది జుట్టు...కాదు చాలా వత్తుగా వుండే జడలు..తల పైభాగం కొంచెం కనిపిస్తోంది...అది విగ్రహం తలేమో, మనిషి తల కన్నా రెండు రెట్లు పెద్దది లాగ వున్నది. ఇంకా పూర్తిగా తెలియట్ల..పెంగ్ గుటకలు వేసి, సంకోచించారు. ఏముందో చూడాలి. మళ్ళీ కొయ్యడం మొదలు పెట్టారు. అకస్మాత్తుగా ఒక ప్రశ్న వచ్చింది, గిరుక్కున తిరిగి అడిగాడు మాణిక్ " ఈ పర్వతం ఇంత వరకు ఎవరూ ఎక్కలేదని చెప్పారు. మరి ఈ బొమ్మలు ఎవరు గీశారు? అదీను ఎన్నో వేల సంవత్సరాల క్రితం?"

మెల్లగా వున్న రాతిని తీసారు...తీసేకొద్దీ అందరికీ సంభ్రమాశ్చర్యాలు...ఇప్పుడు తల స్పష్టంగా కనపడుతోంది..చాలా పెద్దది...నీలం రంగులో వుంది... అది విగ్రహం లాగానే వుంది గట్టిగా..మనిషిని పోలిన తల, కొన్ని తేడాలు మొహంలో..నుదిటి మీద, రెండు కనుబొమ్మల మధ్యలో నిలువుగా ఒక గీత, కొంచెం ఎత్తుగా వుంది...ఏదో బొప్పి కట్టినట్టు...ఆ రాయి మీద చేసిన రంధ్రం గూండా ఒక కెమెరాను పెట్టారు...మొత్తం శరీరం చూడడానికి...చాలా పెద్ద శరీరం, ఏడెనిమిది అడుగులు ఉండొచ్చు...మంచి ధృఢమైన శరీరం...ఏదో వస్త్రం లాగ ఉంది శరీరం మీద ఒకవైపు...ఇంకో వైపు అసలు ఏమీ లేదు.

ఎవరో అన్నారు, ఆ రాయి లోపల ఉష్ణోగ్రత పెరుగుతోందని. మాణిక్ ఆ మాటలు విన్నాడు... ఉష్ణోగ్రత పెరుగుతోందా? అంటే ఆ రాయి లోపల ఇంతకు ముందు చల్లగా వుండేదా? అంటే ఇప్పుడు మనవల్ల వేడి పెరుగుతోందా? అంటే ఈ రాయి లోపల కావాలనే తక్కువ ఉష్ణోగ్రత వుండాలనుకున్నారా?

హఠాత్తుగా అతనికి విషయం అర్థం అయింది...చప్పున ఆ రాయి మీద వున్న బొమ్మల్ని మళ్ళీ చూసాడు...చుట్టూతా మనిషి ఆకారాలు, మధ్యలో పద్మాసనంలో వున్న ఇంకో ఆకారం...తల నుండి గీతలు...చుట్టూతా గీతలు....ఆ బొమ్మ పక్కనే కోడి గుడ్డు ఆకారం చెక్కబడి వుంది...దాంట్లో మనుష్యాకారం....అంటే..

"ఆగండి...స్టాప్...వెంటనే ఆగండి.." గట్టిగా అరిచి పెంగ్ దగ్గరికి పరిగెత్తాడు. ఉలిక్కి పడ్డారందరూ..

"వెంటనే ఆపండి...దీన్ని మూసి వెయ్యండి...కమాన్...ఇంకా ఉష్ణోగ్రత పెరిగితే అందరికీ ప్రమాదం.."

పెంగ్ మాణిక్ ని పట్టుకొని ఆపి "ప్లీజ్ కాం డవున్...మీరేమంటున్నారు?"

"ఈ ఆకారం ఎవరో కాదు....శివుడే...అంటే, ఐ మీన్ మనం శివుడంటే ఎవరిని ఊహించుకుంటామో అతనే...మన ప్రాచీన కాలం నుంచి వర్ణన ఇతని మీద ఆధారపడి చేసిందే...కదిలించకండి..కదలిస్తే తన నుదిటి నుంచి అంతులేని శక్తి విడుదలై, వినాశనం అవుతుంది" "మీకు పిచ్చెక్కిందా? మీ మత దేవుడి లాంటి వారిని చూసేసరికి మీకు హఠాత్తుగా భక్తి పుట్టుకొచ్చినట్టుంది" పెంగ్ అన్నాడు..

"ప్లీజ్, వాదించడానికి టైము లేదు....ఆ రాతి మీద బొమ్మలు చూడండి...వేల సంవత్సరాల క్రితం మనుషులు ఇక్కడికి రావాల్సిన అవసరమేంటి? వారుండే ప్రదేశంలో ఎవరో ఆకాశం నుండి వచ్చారు...చుట్టూతా మనుషులు చేతులు పైకెత్తి వున్నారు...ఆ రేఖలు చూశారా...అతనికి, మనుషులకి యుద్ధం జరిగింది...ఘోర ప్రాణ నష్టం..చివరికి ఎలాగో అతన్ని ఈ స్ఫటికంలో బంధించారు...అతనికి వేడి కావాలి, చలి లో వుంచితే అచేతనుడైపోతాడు. అందుకే వారున్న ప్రదేశం నుండి ఇక్కడికి తీసుకొచ్చారు...తీసుకొచ్చిన్న వాళ్ళు మళ్ళీ వెనక్కి వెళ్ళే ఆలోచన చెయ్యలేదు..అంటే ఇది సూసైడ్ మిషన్...అందుకే మీకు ఇక్కడ ఎముకలు దొరికాయి...మిగతా అందరి బాగు కోసం వాళ్ళు ప్రాణాలు ఇచ్చారు...ఇప్పుడు మనం మళ్ళీ అనవసరంగా మొదలుపెడుతున్నాం..."

పెంగ్ తటపటాయిస్తూ "మీరు చెప్పేది ఎంత వరకు..." అనేలోపల ఎవరో గట్టిగా అరిచారు..రాయి పగలడం మొదలుపెట్టింది..అందరూ వెనక్కి వెళ్ళారు...పగుళ్ళు పెద్దవయ్యి పెళ్ళలు కింద పడ్డాయి...కొన్ని సెకన్ల నిశ్శబ్దం..మళ్ళీ పెద్ద శబ్దంతో రాయి పూర్తిగా పగిలింది.

ఇప్పుడు ఆ ఆకారాన్ని పూర్తిగా చూసే అవకాశం కలిగింది...చూసేసరికి అందరికీ ఒళ్ళు జలదిరించింది. అలాంటి భయంకర ఆకారాన్ని ఇప్పటి వరకు చూడలేదు. ఒక పెద్ద విగ్రహం లాగాపడుకొని వుంది...మనిషి రూపమే...కాని శరీరమంతా నీలం రంగు...తలమీద నుంచి బాగా జడలు, జడలుగా జుట్టు...అవి ఊడలేమో. చేతులు...అవి చేతులేనా? ఏదో ఆక్టోపస్ కి వున్న చేతుల్లాగా చాలా సునాయాసంగా వంగే విధంగా వున్నాయి.. కాని చివర్లో వేళ్ళు....ఒకటి...రెండు...మూడు...నాలుగు...నాలుగు `చేతులు ' ?? ఏదో వుంది ఒక చేతిలో..ఆయుధమా? భుజం, మెడ చుట్టూ ఏవో చుట్టబడి వున్నాయి, లోహంతో తాయారు చేసినవి అనుకుంటా..అవి మెల్లగా రంగు మారడం మొదలెట్టాయి...ముందు ఎరుపు, నారింజ, పసుపు, పచ్చ,...ఇప్పుడు నీలం ఆఖరికి అత్యంత కాంతివంతమైన తెలుపు---

శరీరంలో చలనం. అందరూ భయభ్రాంతులై వెనక్కి పరిగెత్తారు...సెక్యూరిటి వాళ్ళు పరిగెత్తి వచ్చి తుపాకులు ఎక్కు పెట్టారు.. క్షణాలు యుగాలుగా ఉన్నాయి..ఇప్పుడు చేతిలో చలనం..కాంతివంతమైన లోహాలు ఇంకా మెరుస్తూనే వున్నాయి..మెల్లగా కళ్ళు తెరుచుకున్నాయి...తేజోవంతమైనవి, ఏదో మిరుమిట్లుగొలిపే బల్బులు పెట్టినట్టు.... సెక్యూరిటి వాళ్ళ కాల్పులుతో గుహ లోపల దద్దరిల్లింది.. ఆ ఆకారం మెల్లగా లేచి కూర్చుంది...కాల్పులు సాగుతూనే వున్నాయి...బయట సెక్యూరిటి కూడా లోపలికి వచ్చారు..వాళ్ళూ మొదలుపెట్టారు...ఆ ఆకారం చేతులు అడ్డం పెట్టుకుంది..బుల్లెట్లు ఏదో రబ్బర్ బొమ్మకు తగిలినట్టు తగిలి కిందకు పడిపోతున్నాయి...కాళ్ళ (?) మీద నుంచుంది ఆకారం...పూర్తి స్వరూపం అఖండమైన ఒక పెద్ద విగ్రహం లాగా వుంది...చూడటానికి కళ్ళు చాలవు...దేదీప్యమానంగా వుంది...

మాణిక్ అప్రయత్నంగా చేతులు జోడించాడు...ఆ ఆకారం ఒక్కసారి చుట్టూ చూసి తన తేజోవంతమైన కళ్ళు మూసుకుంది...కాల్పులు కొనసాగుతూనే వున్నాయి....నుదిటి మీద వున్న గీతలాంటి ప్రదేశం నుండి ఏదో వెలుగు చిన్నగా కనపడుతోంది...ఆరి, మళ్ళీ వెలుగుతోంది..అదే మళ్ళీ, మళ్ళీ జరుగుతోంది..

ఆ వెలుగు ఒక్క సారి పెద్దదయ్యింది....మాణిక్ ఆఖరి చూపులో అనుకున్నాడు..."హరాయ నమః ".....

# TAM వేసవి సందడి

ఉరుకులు...పరుగులు...పిల్లలను స్కూలుకు పంపే హడావిడీ...పెద్దలు ఆఫీసులకు వెళ్ళే బిజీలో ఎప్పుడూ "శుభం" కార్డు లేకుండా సాగే జీవితంలో ఒక "ఇంటర్వెల్" లాగా TAM వారు తలపెట్టిన సమ్మర్ పిక్నిక్ అందరినీ అలరించింది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సాగిన ఈ పిక్నిక్‌లో పసందైన విందుతో పాటు, ఆట పాటల వినోదం కూడా తోడవడంతో కార్యక్రమం ఆద్యంతం హుషారుగా సాగింది. తెలుగింటి రుచులకు పెట్టింది పేరయిన TAM సంబరాలు ఈసారి కూడా TAM సభ్యులకు నోరూరించే పసందైన వంటకాలు రుచి చూపించాయి. ఈ సందర్భంగా జరిపిన ఆటల పోటీల్లో చిన్నారులకు, మహిళలకు, పురుషులకు విడివిడిగా బహుమతులు అందజేశారు.

ఈ పిక్నిక్‌లో ఇంకొక ముఖ్య భాగం TAM ప్రెసిడెంట్ మరియు కోశాధికారి పదవులకు జరిగిన ఎన్నికలు. TAM 3వ ప్రెసిడెంట్ గా ఎన్నికవడానికి అనిత ముత్తోజు మరియు సురేష్ గెడ పోటీ పడగా సురేష్ గెడ విజయం సాధించారు. వీరు 2017-18 సంవత్సర కాలానికి గాను TAM ప్రెసిడెంట్ గా కొనసాగుతారు. ఇక కోశాధికారి పదవికి జానకి భోగినేని మరియు నాగరాజు కృష్ణ పోటీ పడగా నాగరాజు కృష్ణ విజయం సాధించారు. వీరు 2017-19 కాలానికి గాను కోశాధికారిగా కొనసాగుతారు. ఈ ఎన్నికలు అత్యంత సహృద్భావ వాతావరణంలో జరగడం TAM లోని సభ్యుల స్నేహానికి అద్దం పడుతుంది.

ఇక 2017-18 సంవత్సరానికి గాను TAM వైస్ ప్రెసిడెంట్ గా నాగప్రసాద్ గణపనేని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2017-19 సంవత్సర కాలానికి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా కళ్యాణి సుంకిరెడ్డి, సామినేని శ్రీనివాస్, రాజశేఖర్ యరమల, మరియు రాకేష్ మాధవ్ ఎన్నికయ్యారు.





**ఎడమ వైపు నుండి:** నాగరాజు కృష్ణ, జానకి భోగినేని, సురేష్ గెడ, అనిత ముత్తోజు




వోటర్లకు సూచనలిస్తున్న ఎన్నికల అధికారి కిరణ్ తాళ్ళూరి



బిర్యానీ, నాటు కోడి, ఉలవచారు, పచ్చళ్ళు, పొడులు, జిలేబి...ఒకటేమిటి...ఏది వెతికినా అది తప్పక కలదు..



ఆటల పోటీలు




కుటుంబ సమేతంగా తరలి వచ్చిన TAM సభ్యులు






Polo
HONOR





# Our Proud Sponsors

UNiFY
Solutions Inc.

- Application Development
- Integrated Services Offerings
- ERP & CRM Practice
- Infrastructure & DBA Services
- Unify AppWorld

**Unify Solutions, Inc.**

4 West Rolling Crossroads, Suite #9
Catonsville, MD 21228
Phone: 410-455-5152 | Fax: 410-455-5153
www.unifysolutions.com

SNEHA INDIAN CUISINE

6600 Baltimore National
Pike, Catonsville, MD 21228
**Phone:** (443) 251-2187
info@SnehaIndianCuisine.com
http://www.snehaindiancuisine.com

PMP Easy.com

46838 Willowood Pl, Sterling, VA 20165

**Phone:** (571) 488-1520

**Email:** MyPMP@PMPEASY.com

http://www.pmpeasy.com

Children's Manor
MONTESSORI SCHOOL

4465 Montgomery Rd, Ellicott City, MD 21043

**Phone:** (410) 461-6070

**Email:** ellicottcity@childrensmanor.com

http://www.childrensmanor.com/ellicottcity/

ENTMatrix, Inc.

3448 Ellicott Centre Dr., Suite # 204,
Ellicott City, MD 21043

**Phone:** (410) 881-0455

**Email:** hr@entmatrix.com

http://www.entmatrix.com

**Soma Barman,** Realtor

9251 Baltimore National Pike, Suite D
Ellicott City, MD 21042
Phone: 410-465-6900
Fax: 410-465-6922



THE BOB LUCIDO TEAM
of Keller Williams Integrity
INTEGRITY. KNOWLEDGE. RESULTS.

MATHNASIUM
The Math Learning Center

3290 Pine Orchard Ln, Ellicott City, MD 21042

**Phone:** 443-863-MATH (6284)

**Email:** ellicottcity@mathnasium.com

http://www.mathnasium.com/ellicottcity

# ఉషోదయం



**-రాజశేఖర్ చెరుకూరి**

సమయం సాయంత్రం ఐదు గంటలు అవుతోంది. "ట్రింగ్..ట్రింగ్.." మంటూ ఫోన్ మోగుతోంది...
టీవీలో వార్తలు చూస్తున్న ఉదయ్ భాస్కర్ ఫోన్ ఎత్తి "హలో" అన్నాడు.
అవతల వినిపిస్తున్న శబ్దాన్ని బట్టి చాలా సందడిగా ఉన్నట్లు అనిపించింది...
చరణ్ గొంతు వింటుంటే ఏమి చెప్పబోతున్నాడో చూచాయగా అర్థం అయ్యింది.

“నాన్నా, ఒక గుడ్ న్యూస్...” అంటున్న కొడుకు చెప్పబోయే విషయం తెలిసినా అది వాడి నోటి ద్వారానే వినాలని "ఏంట్రా అది?" అన్నాడు తెలియనట్లు..
నాకు మైక్రోసాఫ్ట్‌లో ఉద్యోగం వచ్చింది.. అది కూడా హైదరాబాద్‌లోనే.. అంటున్నాడు.
“చాలా సంతోషం రా చరణ్” తొందరగా ఇంటికి రా..ఎక్కడి కన్నా రెస్టారెంట్ కి భోజనానికి వెళ్దాం...అన్నాడు ఉదయ్ భాస్కర్.

దానికి చరణ్ ఏమీ మాట్లాడలేదు.
ఏంట్రా...ఏమీ మాట్లాడవు? అన్న తండ్రి మాటలకు "నీతో ఒక ఇంపార్టెంట్ విషయం చెప్పాలి నాన్న.." అన్నాడు చరణ్.
అవునా..మరి చెప్పు...అన్నాడు ఉదయ్ భాస్కర్.
"ఈ గోలలో వద్దు నాన్న. ఇంటికి వచ్చాక ప్రశాంతంగా చెప్తాను" అన్నాడు చరణ్.
సరే బైక్ మీద జాగ్రత్తగా రా..రోజూ చెప్పినట్లే చెప్పాడు ఉదయ్ భాస్కర్.

ఇంటికి వస్తూనే ఏదో చెప్పబోతున్న చరణ్‌తో "ముందు ఫ్రెషప్ అయి రారా..తీరికగా చెబుదువు గాని" అన్నాడు ఉదయ్ భాస్కర్.
మనసులోని విషయం వెంటనే చెప్పాలనిపిస్తున్నా...తండ్రి చెప్పిన దానికి "సరే" అని చెప్పి స్నానం చేసి వచ్చాడు చరణ్.

ఇప్పుడు చెప్పురా..."ఎవరు ఆ అమ్మాయి" అన్నాడు ఉదయ్ భాస్కర్.
ఒక్కసారిగా ఆశ్చర్యపోయినట్లు చూశాడు చరణ్.
చరణ్ ముఖంలోని భావాలకు ఉదయ్ భాస్కర్ నవ్వుతూ..ఈ వయసులో ఉద్యోగం తెచ్చుకోవడం...ప్రేమలో పడటం కంటే పెద్ద సంతోషకరమైన విషయాలు మీ యూత్‌కి ఏమి ఉంటాయి రా...అందుకే అలా అడిగాను. ఒక వేళ తప్పుగా అడిగి ఉంటే సారీ..అన్నాడు ఉదయ్ భాస్కర్
ఛ..ఛ...తప్పేమీ లేదు నాన్న. మీరు ఊహించింది నిజమే. అయినా మీకు కాక నేను ఇంకెవరికి చెప్తాను? అన్నాడు చరణ్.
"ఇంకెవరికి చెప్తాను" అన్న ఆ చివరి మాటలో ఎందుకో బాధ కనపడింది ఉదయ్ భాస్కర్ కి.

అది సరే లేరా..ఇంతకీ విషయం చెప్పు..ఎవరా అమ్మాయి?
"తను నా బాచ్ మేట్ నాన్నా. ఎలెక్ట్రానిక్స్ బ్రాంచ్. పేరు శరణ్య. ఇదిగో ఫొటో" అంటూ చూపించాడు చరణ్.
తీరైన ముఖంతో..ఎంతో ప్రశాంతంగా అనిపించింది ఆ అమ్మాయి ఫోటోలో ఉదయ్ భాస్కర్ కి.
శరణ్యని కూడా మనతో డిన్నర్ కి పిలవకపోయావా ఏదయినా రెస్టారెంట్ కి వెళ్ళొచ్చు అందరం కలిసి. ఏమంటావ్?

"శరణ్యకి బయటి ఫుడ్ పడదు నాన్న. తను ఎప్పుడూ వాళ్ళ అమ్మ పెట్టిన ఫుడ్ తెచ్చుకుంటుంది" అన్నాడు ఉదయ్ భాస్కర్.
అయితే ఇంకా మంచిది. నేనే వంట చేసేస్తాను..అందరం కలిసి ఇక్కడే భోజనం చేసేద్దాం అన్నాడు ఉదయ్ భాస్కర్.

"సరే నాన్న" అని ఆనందంగా చెప్పి అవతలికి వెళ్ళి శరణ్యకి ఫోన్ చేసి వచ్చాడు చరణ్.
ఒక గంటలో వస్తానంది నాన్న శరణ్య..అన్నాడు చరణ్.

చరణ్ ముఖంలో వెయ్యి వోల్టుల విద్యుత్ శక్తి చూసి చాలా సంతోషం వేసింది ఉదయ్ భాస్కర్ కి. ఇంతలో వంట సంగతి గుర్తొచ్చి "సరే రా నువ్వు టీవీ చూస్తూ ఉండు..నేను ఇంతలో వంట చేసేస్తాను" అన్నాడు ఉదయ్ భాస్కర్.

తండ్రికి తను వంటలో హెల్ప్ చేస్తానన్నా చేయనివ్వడని తెలుసు. "మీ అమ్మ ఉంటే నీకు వంట గదిలోకి రావాల్సిన అవసరం ఉండదు కదరా..కాబట్టి నీకున్న టైం నీ చదువు మీద పెట్టు" అంటాడు నాన్న.

ఇంటి బెల్ మోగడంతో వెళ్ళి తలుపు తీశాడు చరణ్. ఎదురుగా చిరునవ్వుతో శరణ్య. ఎందుకో కొత్తగా అనిపించింది. నిన్నటి దాకా తను ఒక క్లోజ్ ఫ్రెండ్ మాత్రమే. ఈ రోజు ఎందుకో అంతకు మించి తమ మధ్య బంధం పెరిగింది అనిపిస్తుంది.

"హలో...లోపలికి రావొచ్చా.." తననే చూస్తూ ఏదో ఆలోచిస్తున్న చరణ్ ని అడిగింది గుమ్మం బయట నిలబడ్డ శరణ్య.
ఆ మాటలకు ఈ లోకంలోకి వచ్చిన చరణ్ "సారీ..లోపలికి రా" అన్నాడు నవ్వుతూ.

మెల్లగా వచ్చి సోఫాలో కూర్చుంది శరణ్య. చరణ్ వాళ్ళ నాన్న రాగానే లేచి నమస్కారం పెట్టింది.
"పర్లేదమ్మా...ఫ్రీగా ఉండు. నో ఫార్మాలిటీస్" అన్నాడు ఉదయ్ భాస్కర్.
"చరణ్ పిలవగానే వచ్చావంటే నీకు చరణ్ అంటే చాలా నమ్మకం, ప్రేమ అనుకుంటాను" అన్నాడు నవ్వుతూ ఉదయ్ భాస్కర్.

అవునంకుల్...అంది శరణ్య ఉదయ్ భాస్కర్ వైపే చూస్తూ..
"చరణ్..అమ్మాయికి వెజిటబుల్ సూప్ ఇవ్వు" అన్నాడు ఉదయ్ భాస్కర్ అప్పటికే టీపాయ్ మీద ఉంచిన సూప్ చూపిస్తూ.
"ఇక్కడ నువ్వు ఏమీ మొహమాటపడకమ్మా...మీ ఇల్లు లాగానే భావించు" అన్నాడు ఉదయ్ భాస్కర్.

"శరణ్య కి కూడా ఒరాకిల్‌లో జాబ్ వచ్చింది నాన్న. తన పోస్టింగ్ కూడా హైదరాబాద్ లోనే" అన్నాడు చరణ్ కబుర్లు మొదలుపెడుతూ..
"చాలా సంతోషం చరణ్. ఈ ఐటీ ఉద్యోగాలు మొదలయ్యాక భర్యా, భర్త ఒక చోట ఉండటం కూడా కష్టం అయిపోతుంది. అంతకాన్నా దౌర్భాగ్యం ఏముంటుంది.." అన్నాడు ఉదయ్ భాస్కర్.
అప్పుడే "భర్యా..భర్తల" గురించి చెప్పే సరికి చరణ్, శరణ్య కొంచెం సిగ్గుపడి ఒకరినొకరు చూసుకున్నారు.

అందరూ సూప్ తాగుతూ మౌనంగా ఉండగా..."నిన్ను ఒక ప్రశ్న అడుగొచ్చా శరణ్య.." అన్నాడు ఉదయ్ భాస్కర్.

"తప్పకుండా అంకుల్.." అంది శరణ్య ఎమి అడుగుతారో అనుకుంటూనే..
"ఇక్కడికి వచ్చేటప్పుడు మీ ఇంట్లో ఎక్కడికి వెళ్తున్నానని చెప్పావ్" అని అడిగాడు ఉదయ్ భాస్కర్.
"ఫ్రెండ్ ఇంటికి వెళ్తున్నాను అని చెప్పానంకుల్.." అంది శరణ్య ఇబ్బందిగా.
"ఫ్రెండ్ అంటే బాయ్ ఫ్రెండ్ అని మీ ఇంట్లో అనుకోరనుకుంటా. అంటే మీ విషయం మీ ఇంట్లో ఇంకా తెలియనట్లే కదా..." నవ్వుతూ అడిగాడు ఉదయ్ భాస్కర్ వాతావరణాన్ని కొంచెం తేలిక పరుస్తూ.
శరణ్య మౌనంతో అర్ధాంగీకారం తెలిపింది.

నీకు చరణ్ మీద ఉన్న ప్రేమ మీద నాకు అపనమ్మకం లేదమ్మా. కానీ ఒక్క విషయం సూటిగా చెప్పు. ఒక వేళ మీ ఇంట్లో "చరణ్ నచ్చకపోయినా, మరో ఉద్దేశం ఉన్నా..మీరు ఇద్దరూ బాధపడతారు. కాబట్టి, మీ ప్రయాణం మరింత ముందుకు సాగే ముందే మీ పెద్దలకు మీ విషయం చెప్పు. చరణ్ తరఫు నుండి ఎటువంటి ఇబ్బందీ ఉండదు. నా కొడుకు మీద నాకు నమ్మకం ఉంది. అలాగే నా కొడుకు సంతోషం కంటే నాకు ఏదీ అవసరం లేదు.." అన్నాడు ఉదయ్ భాస్కర్.
అలాగే అంకుల్...అంది శరణ్య.
సరే భోజనం చేద్దామా...అన్నాడు ఉదయ్ భాస్కర్. అలాగే అన్నట్లు తల ఊపారు చరణ్, శరణ్య.
చరణ్, శరణ్యలిద్దరికీ ఉదయ్ భాస్కర్ కొసరి కొసరి వడ్డిస్తున్నాడు.
"మీ నాన్నగారేం చేస్తుంటారమ్మ..." అడిగాడు ఉదయ్ భాస్కర్, శరణ్య భోంచేస్తుండగా..
శరణ్యకి నాన్న లేరు నాన్న..అన్నాడు చరణ్ అందుకుంటూ.
"ఓ..ఐ యాం సారీ అమ్మా.." అన్నాడు ఉదయ్ భాస్కర్.
తండ్రి ఇంకేమీ మాట్లాడకుండా మౌనంగా ఉండే సరికి "శరణ్య వాళ్ళ అమ్మగారు ఉషా రాణి గారు సంస్కృతం లెక్చరర్ నాన్న" అన్నాడు చరణ్ ఏదో ఒకటి మాట్లాడాలన్నట్లు.

"అవునా"..అని మళ్ళీ ఒకసారి శరణ్యని పరీక్షగా చూశాడు ఉదయ్ భాస్కర్.
"ఉష రాణి"..."సంస్కృతం లెక్చరర్".. ఈ రెండు మాటలు...మెదడు పనిచేయకుండా చేశాయి అతనికి.

ఇంకేమీ మాట్లాడకుండా భోజనం ముగించాడు ఉదయ్ భాస్కర్. అతనితో పాటు చరణ్, శరణ్య కూడా మౌనంగానే భోజనం చేశారు.

మళ్ళీ వచ్చి అందరూ సోఫాలో కూర్చున్నారు.
మీ స్వంత ఊరు.. అంటే తాతయ్య వాళ్ళది ఏ ఊరు తల్లి..అడిగాడు ఉదయ్ భాస్కర్ శరణ్యని.
"తెనాలి దగ్గర విష్ణుపురం అండీ...మా తాతయ్య గారి పేరు విశ్వనాధ శాస్త్రి గారని పెద్ద పండితులని మా అమ్మ చెప్తూ ఉంటుంది" అంది శరణ్య.
ఏది వినకూడదనుకున్నాడో అదే విన్నాడు ఉదయ్ భాస్కర్. ఇంకేమీ మాట్లాడలేక అచేతనంగా అయిపోయాడు. అయినా బయటపడకుండా ముఖంలో ఏ భావం లేకుండా కూర్చున్నాడు.

వెళ్ళొస్తానంకుల్...మీరు చెప్పినట్లు మా ఇంట్లో త్వరలోనే ఈ విషయం చెప్పి ఇంట్లో వాళ్ళ ఆశీర్వాదం తీసుకుంటాను..అంది శరణ్య.
ఉదయ్ భాస్కర్ కి ఏం మాట్లాడాలో అర్ధం కాలేదు. అలాగే అన్నట్లు చూశాడు శరణ్య వైపు.
తండ్రి హఠాత్తుగా మౌనంగా అయిపోవడం గమనించాడు చరణ్. శరణ్య ని బయటి దాకా సాగనంపి ఇంట్లోకి వచ్చి నాన్నని అడుగుదాం అనుకున్నాడు. కానీ ఇంట్లోకి వచ్చే సరికే నాన్న తన బెడ్రూంలోకి వెళ్ళి అటు తిరిగి పడుకోవడం గమనించాడు. ఎదన్నా ఉంటే నాన్నే చెబుతాడులే అని పడుకోవడానికి వెళ్ళిపోయాడు.

ఉదయ్ భాస్కర్ అటువైపు తిరిగి పడుకుని ఆలోచిస్తున్నాడు. కాలంతో పాటు మరుగున పడిన కొన్ని సత్యాలు మళ్ళీ ఇన్ని రోజుల తరువాత తనకు విధి గుర్తు చెయ్యడం వింతగా ఉంది. అంటే శరణ్య ఉషా రాణి కూతురా? విధి నాకు వేసిన శిక్ష సరిపోలేదా...నేను ఏమి పాపం చేశానని ఇంకా నన్ను తరుముతుంది?...ఇలా ఆలోచిస్తూనే రాత్రంతా గడిపేశాడు.

ప్రొద్దున్నే లేస్తూనే కొడుకుని పిలిచాడు ఉదయ్ భాస్కర్.
"గుడ్ మార్నింగ్ నాన్న..ఎలా ఉన్నారు? రాత్రి ఎందుకో మీరు కొంచెం అలసటగా కనిపించారు. అందుకే మిమ్మల్ని డిస్టర్బ్ చెయ్యకుండా వెళ్ళి పడుకున్నాను" అన్నాడు చరణ్.

"నీకు ఒక విషయం చెప్పాలి చరణ్..." అన్నాడు ఉదయ్ భాస్కర్.
చెప్పండి నాన్న..
నువ్వు శరణ్య ని మర్చిపోగలవా? అన్నాడు ఉదయ్ భాస్కర్.
చరణ్ నిర్ఘాంతపోయి చూశాడు తండ్రి వైపు. తాను ఏమి విన్నాడో ఒక క్షణం అర్ధం కాలేదు.
దేనికి నాన్న? శరణ్య మన కాస్ట్ కాదనా..అన్నాడు గొంతు పెగుల్చుకుంటూ..

ఒక్క క్షణం చరణ్ కళ్ళలోకి సూటిగా చూశాడు ఉదయ్ భాస్కర్. నెలల పసికందుగా ఉన్నప్పుడు హాస్పిటల్‌లో కన్న వాళ్ళు వదిలేస్తే తను తెచ్చి పెంచుకున్నాడు చరణ్ ని. పుట్టుకతో వాడి కులం ఏమిటో కూడా నాకు తెలియదు. ఈ విషయం ఏనాడు బయట పడకుండా గుండెల్లో దాచుకుని తల్లీ, తండ్రీ తానే అయి పెంచాడు చరణ్ ని. అలాంటిది ఈ రోజు వాడు నన్నే ఆ ప్రశ్న అడగడం చాలా బాధ పెట్టింది. అయినా నేను వాడిని చెయ్యమన్న పని వాడిని ఇంకెంత బాధపెట్టి ఉంటుందో నేను అర్ధం చేసుకోగలను. అందుకే అంతలోనే మనసులో సర్దుకున్నాను.

దయచేసి "ఎందుకూ, ఏమిటీ" అని నన్ను అడగొద్దు చరణ్. ఈ తండ్రి మీద గౌరవం ఉంచి ఆ అమ్మాయిని మర్చిపో అన్నాడు. చరణ్ ఏడుస్తుండగా చూడలేక అవతలికి వెళ్ళిపోయాడు ఉదయ్ భాస్కర్.

* * *

చరణ్ కాలేజి నుండి బైక్ మీద ఇంటికి వస్తున్నాడు. చివరి సెమెస్టర్ అవక ముందే కాంపస్ ఇంటర్వ్యూలో సెలెక్ట్ అవడం వల్ల ఇంకా కొన్ని రోజులు కాలేజికి అటెండ్ అవ్వాలి. ఇంతలో ఫోన్ మోగడంతో బ్లూటూత్ ఆన్ చేసి హలో అన్నాడు. అవతల నుంచి శరణ్య హాయ్ అంది. "ఏంటి చరణ్ .. ఈ మధ్య ఫోన్ కూడా చెయ్యడం లేదు. కాలేజికి కూడా సరిగా రావడం లేదు. ఆరోగ్యం అంతా బాగానే ఉంది కదా? ఆర్ యూ ఓకే?" అంది శరణ్య.

"ఐ యాం ఫైన్ శరణ్య" అన్నాడు చరణ్ పొడిగా.

చరణ్ నీతో ఒక విషయం చెప్పాలి. మా అమ్మతో మన విషయం చెప్పాను. "అవును" అనలేదు...అలాగని "కాదు" అనలేదు. ఒక సారి నిన్ను ఇంటికి భోజనానికి పిలవమంది. రేపు కుదురుతుందా? అంది శరణ్య.

"రేపు కొంచెం పని ఉంది శరణ్య" అని దాటేయబోయాడు చరణ్. అయితే సండే లంచ్ కి తప్పకుండా రావాలి. అమ్మకి కూడా చెప్తున్నాను. ఇంకేమీ మాట్లాడకు" అని ఫోన్ పెట్టేసింది శరణ్య.

సండే రానే వచ్చింది. చరణ్ ఎక్కడ మర్చిపోతాడో అని శరణ్య పొద్దున్నే మెసేజి పెట్టింది. "వీలయితే అంకుల్ ని కూడా తీసుకుని రా..." అని కూడా అంది.

ఈ రోజుకి తప్పించుకున్నా, రేపటి నుంచి మళ్ళీ కాలేజీలో శరణ్యకి ఎదురు పడక తప్పదు. అయినా తన తండ్రి ఇంత హఠాత్తుగా ఈ డెసిషన్ తీసుకోవడానికి కారణం ఏమిటి? శరణ్య వాళ్ళ ఇంటికి వెళ్తే ఏమన్నా క్లూ దొరుకుతుందేమో అని అనుకున్నాడు. తాను వెళ్తున్నట్లు తండ్రికి చెప్పకపోవడమే మంచిది అనుకుని శరణ్య ఇంటికి వెళ్ళాడు చరణ్.

అపార్ట్‌మెంట్ కాలింగ్ బెల్ నొక్కగానే శరణ్య నవ్వు ముఖంతో తలుపు తీసింది. శరణ్య వాళ్ళ అమ్మగారు వంటగదిలో ఉన్నట్లు తెలుస్తుంది. హాల్లో కూర్చుని చుట్టూ చూస్తున్నాడు చరణ్. ఇంతలో శరణ్య వాళ్ళ అమ్మగారు వచ్చారు "ఎలా ఉన్నావు బాబు" అంటూ.

ఆమె వైపే తదేకంగా చూస్తూ "బాగున్నాను ఆంటీ" అన్నాడు చరణ్. ఆమెను ఎక్కడో చూసినట్లు అనిపించింది చరణ్ కి. బాగా తెలిసిన మనిషి అనిపిస్తోంది. కానీ సరిగా గుర్తుపట్టలేక పోతున్నాడు.

"మీరు ఇద్దరు కబుర్లు చెప్పుకుంటూ ఉండండి బాబు. నేను ఒక పావు గంటలో రెడీ అయ్యి వచ్చేస్తాను. అందరం కలిసి భోంచేస్తూ మాట్లాడుకోవచ్చు" అంది శరణ్య వాళ్ళ అమ్మ.

అలాగే అన్నట్లు తల ఊపాడు చరణ్ ఏమీ మాట్లాడకుండా.

శరణ్య చరణ్ వైపే చూస్తుంది. చరణ్ ఇప్పుడు తన ఇంట్లో ఉన్నాడు. ఆ ఊహే ఆమెకు చాలా మధురంగా ఉంది. అలాగే తన తల్లి ఎలా స్పందించబోతోందో కూడా అర్థం కాక ఒక పక్క భయంగా కూడా ఉంది.

చరణ్ మనసులో ఏవో ఆలోచనలు. "శరణ్య వాళ్ళ అమ్మని ఎక్కడ చూశాను.." అని ఆలోచిస్తున్నాడు.

శరణ్య...నీ చిన్నప్పటి ఫోటో ఆల్బంస్ ఏమైనా ఉన్నాయా? అన్నాడు చరణ్.

"చిన్నప్పటి నన్ను చూసి ఎక్కిరించను అంటే చూపిస్తాను" అంటూ నవ్వుతూ కొన్ని ఆల్బంస్ తెచ్చి ఇచ్చింది శరణ్య.

ఎక్కువగా శరణ్య ఒక్కతే ఉన్న ఫోటోలే ఉన్నాయి. ఒక చోట శరణ్య ని ఎత్తుకున్న వాళ్ళ అమ్మగారి ఫోటో ఉంది. అది చూసి కొయ్యబారిపోయాడు చరణ్. మళ్ళీ మళ్ళీ చూశాడు. అవును అదే రూపం. చిన్నప్పుడు తను ఏడ్చి అమ్మ కావాలి అంటే తనకు నాన్న "ఇదిగో అమ్మ" అని చూపించే ఫొటో. కొంచెం పెద్దవుతుండగా నేను అమ్మకోసం ఏడవటం తగ్గిపోగానే నాన్న ఈ ఫోటో ఎక్కడో పోయింది అని చెప్పాడు. ఇంక అప్పటి నుంచి అమ్మ ఫోటో కూడా నేను ఎప్పుడూ పెద్దగా చూడలేదు. అమ్మ తన చిన్నప్పుడే చనిపోయింది అని చెప్పే నాన్న ఆ టాపిక్ ఎప్పుడు వచ్చినా కూడా ఎక్కువ మాట్లాడకుండా కట్ చేసే వాడు. అంటే అమ్మ బ్రతికే ఉందా? శరణ్య వాళ్ళ అమ్మే నా అమ్మా? అంటే శరణ్య తనకి ఏమవుతుంది? ఈ ప్రశ్నలు తల్చుకుంటేనే గుండె ఆగినంత పని అవుతుంది. అందుకే శరణ్య ఇంట్లో వాళ్ళ వివరాలు తెలుసుకోగానే ఆ రోజు నాన్న అలా అయిపోయాడా? ఇంకేమీ అర్థం కావడం లేదు చరణ్ కి. తల పట్టుకున్నాడు.

"ఏమయ్యింది చరణ్..అలా ఉన్నావు" అంది శరణ్య.

"కొంచెం తలనొప్పిగా ఉంది శరణ్య. ఏమీ అనుకోవద్దు. మీ అమ్మగారికి చెప్పు. ఈసారి ఎప్పుడైనా వస్తాను. అర్జెంట్ గా టాబ్లెట్ వేసుకోవాలి.." అని చెప్పి శరణ్య సమాధానం కోసం ఎదురు చూడకుండా వెళ్ళిపోయాడు చరణ్.

"జాగ్రత్త చరణ్.." అన్న శరణ్య మాటలు చరణ్ చెవికి చేరనే లేదు.

★ ★ ★

"నాన్న, మీతో ఒక విషయం మాట్లాడాలి" అన్నాడు చరణ్.

ఎప్పుడూ మొహమాటం గా మాట్లాడే చరణ్ అంత దృఢంగా అడిగేసరికి "రా చరణ్, అలా కూర్చుని మాట్లాడు" అన్నాడు ఉదయ్ భాస్కర్.

"నిన్న నీకు చెప్పకుండా శరణ్య వాళ్ళ ఇంటికి వెళ్ళాను. అక్కడ శరణ్య చిన్నప్పటి ఫొటోల్లో అమ్మని చూశాను." అని ఆగిపొయ్యాడు చరణ్.

చరణ్ నోటి వెంట "అమ్మ" అనే మాట రావడం చాలా కొత్తగా అనిపించింది ఉదయ్ భాస్కర్ కి. అసలు ఆ అవసరం లేకుండా వాడిని పెంచడానికి చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడ్డాడు. తన జీవితంలో దాచిన అతి పెద్ద రహస్యాన్ని విప్పే సమయం వచ్చిందని అనిపించింది ఉదయ్ భాస్కర్ కి. కొడుక్కి ఇలా చెప్పసాగాడు..

నేను, ఉష తెనాలిలో ఒకే కాలేజీలో లెక్చరర్లు గా పని చేసే వాళ్ళం. మా భావాలు నచ్చి ఇద్దరం ప్రేమించుకున్నాం. నేను తమ కులం వాడిని కాదని ఉష వాళ్ళ నాన్న గారు పెళ్ళి చేయనన్నారు. ఉష ఎంతో సాంప్రదాయ కుటుంబం నుండి వచ్చినా చాలా స్వతంత్ర భావాలున్న వ్యక్తి. తన తండ్రికి ఎదురు తిరిగి నన్ను పెళ్ళి చేసుకోవడానికి సిద్ధపడింది. ఇది తెలిసి వాళ్ళ నాన్న గారు ఆత్మహత్యకి పాల్పడ్డారు. చనిపోతూ ఉష చేత తన కులస్తుడినే పెళ్ళి చేసుకుంటానని మాట తీసుకున్నారు. ఉష నిలువునా క్రుంగిపోయింది. తన వల్ల తండ్రి చనిపోయాడని కుమిలిపోయింది. "దయచేసి నన్ను మర్చిపోండి" అని నాకు చెప్పి ఆ ఊరి నుండి తన తమ్ముడిని, చెల్లిని తీసుకుని వెళ్ళిపోయింది. ఆ తరువాత ఏమి జరిగిందో నాకు తెలియదు. తన తండ్రి చావు తన మీద వేసిన ముద్ర చూశాక నేను ఎప్పుడూ తన గురించి తెలుసుకుని దగ్గరవ్వడానికి సాహసించలేదు.

నీకు నేను అసలు తండ్రిని కాదు. నువ్వు నెలల పసికందుగా ఉన్నప్పుడు నిన్ను అనాధగా ఆసుపత్రిలో వదిలేస్తే నేను తెచ్చి పెంచుకున్నాను. ఈ విషయం నీకు తెలిస్తే నువ్వు జీవితాంతం ఎంత బాధ మోయాల్సి వస్తుందో నాకు తెలుసు. అందుకే నిన్ను తీసుకుని దూరం గా హైదరాబాద్ కి వచ్చాను. నువ్వు చిన్నప్పుడు మిగిలిన పిల్లల అమ్మలను చూసి "అమ్మ కావాలి" అని చాలా ఏడ్చే వాడివి. నా హృదయంలో స్థానం ఉన్న ఒకే ఒక స్త్రీ ఫొటో నీకు చూపించేవాడిని. ప్రేమించి నేను చేసిన తప్పు ఇలా ఇన్ని రోజుల తరువాత నా కొడుకుని కూడా బాధపెడుతుందని ఊహించలేకపోయాను. నన్ను క్షమించు చరణ్ అని కన్నీటిపర్యంతం అయ్యాడు ఉదయ్ భాస్కర్.

లేదు నాన్న. నా గురించి నేను బాధ పడటం లేదు. చాలా గర్వపడుతున్నాను. ఒక స్త్రీ మూర్తిని పేరు పెట్టలేని బంధంతో మనసులో ప్రతిష్టించుకున్నావు. ఒక అనాధకి పేరు పెట్టి కన్న కొడుకుగా చేసుకున్నావు. శరణ్యతో నా పెళ్ళికి సరైన వరస కుదరదని నీవు పడుతున్న తపన చూస్తే కన్న కొడుకుగా నా మీద నీకు ఉన్న ప్రేమకి ప్రాణాలయినా ఇవ్వొచ్చు అనిపిస్తుంది. నీ కొడుకునైనందుకు చాలా గర్వంగా ఉంది నాన్న...అని తండ్రికి కౌగిలించుకుని భోరున విలపించాడు చరణ్.

★ ★ ★

కాలేజి అయిపోయి ఇంటికి బయల్దేరుతుండగా "చరణ్.." అని దూరం నుంచి పిలుపు వినపడింది. అది శరణ్య గొంతే అని తెలుసు...అందుకే వెనక్కి తిరగకుండా వెళ్ళిపోతుండగా..ఇంకొంచెం గట్టిగా పిలిచింది శరణ్య. ఎప్పటికయినా ఈ విషయం శరణ్యకి చెప్పడమే ఇద్దరికీ మంచిది అనిపించి "శరణ్య, కాలేజీ పక్కన ఉన్న కాఫీ షాప్ కి వెళ్ళి మాట్లాడుకుందాం. నీ స్కూటీ తీసుకుని అక్కడికి రా" అన్నాడు చరణ్.

ఐదు నిమిషాల తర్వాత ఇద్దరు కాఫీ షాపులో ఉన్నారు. ఈ విషయం విని శరణ్య ఎంత అప్సెట్ అవుతుందో అని భయపడుతూ శరణ్యకి అంతా పూస గుచ్చినట్లు చెప్పాడు చరణ్. అంతా విన్న శరణ్య "అయితే నువ్వు నాకు అన్నయ్యవి అవుతావా..." అని బుంగ మూతి పెట్టి ఫక్కున నవ్వింది. ఆమె చేష్టలకు కోపం వచ్చింది చరణ్ కి. నువ్వు నాకు ఏమవుతావో నాకు తెలియదు శరణ్య, కానీ...మన మధ్య ఇప్పుడున్న బంధం మాత్రం ఇక ముందు ఉండదు" అని లేచి వెళ్ళబోతున్న చరణ్ ని చేయి పట్టి ఆపేసింది శరణ్య. "నాకు చాలా సంతోషంగా ఉంది చరణ్" అంది. ఆమె వైపు పిచ్చి దానిలా చూసి వెళ్ళబోయాడు చరణ్.

"నువ్వు నా తల్లి అనుకుంటున్న వ్యక్తి నా అసలు తల్లి కాదు. నా మేనత్త." వెళ్ళబోతున్న చరణ్ ఈ మాటలు విని షాక్ కి గురయ్యాడు.

అవును చరణ్. మా అమ్మ, నాన్న నేను ఏడవ క్లాస్ లో ఉన్నప్పుడు యాక్సిడెంట్‌లో చనిపోతే, జీవితంలో పెళ్ళి చేసుకునే ఆలోచన లేని మా అత్తయ్య నన్ను పెంచింది. నేను చాలా రోజుల వరకు "అత్త" అనే పిలిచే దాన్ని. కానీ వాళ్ళు వీళ్ళు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడం అత్తకి ఇబ్బందిగా ఉండేది. అందుకే నేను పెద్దయ్యాక "అమ్మ" అని పిలవడం మొదలుపెట్టాను. ఆ రోజు నువ్వు భోజనానికి వచ్చినప్పుడు ఈ విషయాలు అన్నీ చెబుదాం అనుకున్నాను. కానీ నువ్వు వెళ్ళిపోవడంతో కుదరలేదు. నాకు అత్తయినా అమ్మయినా నాన్నైనా అన్నీ ఆవిడే అనేది నిజం. కానీ మా మధ్య దేవుడిచ్చిన అత్త-మేనకోడలు అనే బంధం ఉండగా మనకి ఆ దేవుడు అన్యాయం చెయ్యలేదనే నేను అనుకుంటాను...అంది శరణ్య

చరణ్ నమ్మలేని నిజాన్ని చూసినట్లు సంబరపడ్డాడు. హమ్మయ్య కొన్ని రోజులుగా నేను, నాన్న అనుభవించిన క్షోభ వట్టిదేనా? ఈ విషయం వెంటనే నాన్నతో చెప్పాలి. "గుండెల మీద భారాన్ని తీసేసావు" శరణ్య అన్నాడు చరణ్ ఉప్పొంగిన ఆనందంతో.

ఇప్పుడు మనం ఇంకొక పని చేయాలి శరణ్య. మనం ఇద్దరం కలిసి మా నాన్న ని మీ అత్తయ్యని కలపాలి. ఇన్ని రోజులు ఎన్నో కష్టాలకోర్చి మనల్ని పెంచి పెద్ద చేసిన వాళ్ళకి మనం ఇవ్వగలిగిన చిన్న కానుక ఇదే. దీని కోసం మనం ఒక ప్లాన్ వేద్దాం అని శరణ్య చెవిలో ఒక ప్లాన్ చెప్పాడు చరణ్. సరే అంది శరణ్య.

★ ★ ★

చరణ్ తన తండ్రిని తీసుకుని గుడికి వచ్చాడు. ఎప్పుడూ గుడికి వెళ్దామని అడగని కొడుకు వెళ్దామనే సరికి "సరే" అన్నాడు ఉదయ్ భాస్కర్. దేవుడికి దణ్ణం పెట్టుకుని తిరిగి వస్తుండగా...వారికి శరణ్య ఎదురొచ్చింది. వెనకాలే ఉషా రాణి. ఇన్ని సంవత్సరాల తరువాత చూసినా ఒకరినొకరు వెంటనే గుర్తు పట్టారు. ఉషా రాణి షాక్ లోనే ఉండగా ముందుగా తేరుకున్న ఉదయ్ భాస్కర్ వెళ్ళిపోబోతుంటే చరణ్ తన తండ్రి చేయి పట్టుకుని "ఒక్క నిముషం నాన్న" అన్నాడు. నేను, శరణ్య మీతో కొన్ని విషయాలు చెపాలి అని వాళ్ళ అంగీకారం కోసం ఎదురు చూడకుండా జరిగిన విషయం చెప్పారు. చరణ్ గురించి తెలుసుకున్న ఉషా రాణి ఆశ్చర్యానికి గురి కాగా..ఉదయ్ భాస్కర్ గుండెల మీద భారం దిగినట్లు చాలా ఆనందపడ్డాడు. మరోసారి దేవుడి వైపు తిరిగి మనసులోనే దణ్ణం పెట్టాడు.

నాన్నా...నా తరఫున, శరణ్య తరఫున, మీ ఇద్దరికీ ఒక రిక్వెస్ట్. "మీరు ఇద్దరూ ఇన్ని రోజుల తర్వాత అయినా ఒక్కటి అవ్వాలి అనేదే మా కోరిక" అని ఉదయ్ భాస్కర్, ఉషా రాణి ముఖాల్లోకి చూశారు. వారిద్దరూ చాలా నిర్మలంగా ఉన్నారు.

ఉషా రాణి చరణ్ తో "బాబు, ఇప్పుడు మాకు కావలసింది పెళ్ళి కాదు. ఈ నడి వయసు దాటిన జీవితంలో దేవుడు ఒక మంచి స్నేహితుడిని నా కోసం పంపాడు అని నేను అనుకుంటున్నాను. ఎవరో ఏదో అనుకుంటారు అనుకునే వయసు దాటిపోయాం. అంతకు మించి మానసిక పరిపక్వత కలిగి ఉన్నాం. మీరు సంతోషంగా ఉంటే మాకు అంత కన్నా సాధించాల్సింది ఏమీ లేదు. మేము ఎదుర్కొన్న ఇబ్బందులు ఈ రోజున మీకు కలగ కుండా చూడగలగడం కూడా మేము సాధించిన విజయమే" అని చెప్పి ఉదయ్ భాస్కర్ ముఖం లోకి చూసింది. నీ మాటలు అక్షర సత్యం అన్నట్లు ప్రశాంత వదనంతో ఉషా రాణి వైపు చూశాడు ఉదయ్ భాస్కర్.

నలుగురు కలిసి కొత్త ప్రయాణానికి ముందడుగు వేశారు.

icore Infotech

- IT Consulting
- Application Development
- IT Training (Class Room & Online)
- Health Information Technology
- Search Engine Optimization

ICORE INFOTECH INC
8726 Town and Country Blvd, Suite 101
Ellicott City, MD 21043
Phone: 301-221-6677 | hr@icoreinfotech.com

Primatech Solutions Inc
Success Comes with Connectivity

Primatech Solutions Inc.
6152 Golden Bell Way, Columbia MD 21045
Phone: (516) 850 8949
www.primatechna.com
Contact: anitha@primatechna.com

CVATax
Comilang & Varghese Associate
301-910-6876

CVATax
Comilang & Varghese Associates
Tax Preparation
*Federal & State Returns*
www.cvatax.com

CURIE LEARNING
*learning with the leader ...*
www.curielearning.com

- Pre-K , Kindergarten and Grade-1 Enrichment Program
- Grades 2-12 Enrichment Program
- Grades 2-12 Advanced Program
- PSAT / SAT / ACT / CO-GAT Courses
- English Writing Program

3240 Corporate Ct C,
**Ellicott City**, MD 21042
Phone : (443) 325-5298

13202 Executive Park Terrace,
**Germantown**, MD 20874
Phone : (443) 325-5298

yuva DANCE ACADEMY

- Bollywood Fusion
- Kathak Classical
- Bollywood Zumba
- Garba

YUVA Dance Academy
3240 Corporate Ct Suite E, Ellicott City, MD 21042
Phone: 410 236 4567 | 571 499 8645
http://www.yuvadanceacademy.com

# Our Proud Sponsors

**Greater**
Montessori School

8866 Columbia 100 Pkwy, Columbia, MD 21045
**Phone:** (443) 741-2337
**Email:** info@greatermontessori.com
http://greatermontessori.com/

**K C Accounting & Tax Services**
**Madhavilatha Chintalapati, CPA**

**9372 Paragon Way, Owings Mills MD 21117**

**Ph. (410) 988-7408 | Fax. (410) 558-6393**

KC ACCOUNTING & TAX SERVICES

ITIN - Certified Acceptance Agent

Authorized IRS e-file Provider

RELIS LLC
INFORMATION MANAGEMENT

- ✓ IT Staffing
- ✓ Software Development
- ✓ Application Maintenance
- ✓ QA Testing
- ✓ Software Re-Engineering
- ✓ IT Training

**RELIS LLC Information Management**
301 Maple Ave West, Suite 220, Vienna, VA 22180
Phone: 703-635-7779 | Fax: 240-482-8345
Email: contact@relis-llc.com

# అన్నదాత

-రవి కొప్పరపు

నా పక్కన నిల్చున్న ఈయన పేరు సురేష్ బొర్లేపల్లి (చివరి పేరు సరిగా గుర్తు లేదు). నా జీవితంలో ఇంత నిస్వార్థపరులని, అత్యంత ఉన్నతమైన స్వభావం కలవారిని నేను కలవలేదు. నాకు మన భారత దేశ వంటకాలు ఎంత ఇష్టమో, అందునా మన తెలుగు వంటకాలంటే ఎంత ప్రాణమో, అది ఇక్కడ అమెరికా లో దొరక్క నేను పడే అవస్థలు ఈ పాటికే మీరు ముందు సంచికల్లో చదివి ఉంటారు (' అమెరికా బిచ్చగాడు '). అలాంటి నాకు, ఈయనని కలవడం నా జీవితంలో ఒక అద్భుత ఘట్టం.

పోయిన నెల నేను విజయవాడ వెళ్ళినప్పుడు, దగ్గర్లో వైకుంఠపురం అనే ఊరికి వెళ్ళా మా తమ్ముడి ఫ్యామిలీ, నా పిల్లల్తో సహా. అది నవ్యాంధ్ర రాజధాని అమరావతికి దగ్గర్లో ఉంది. విజయవాడ నుండి ఒక ముప్పావుగంట ప్రయాణం కార్లో. అక్కడ కొండ మీద గుడి ఉంది. ఆ కొండెక్కి చూస్తే కృష్ణా నది, దాని చుట్టుపక్కల ఊళ్ళు అన్నీ కనిపిస్తాయి. అత్యంత మనోహరమైన దృశ్యం. ఆ గుడి రెడ్డి రాజుల కాలం (పదకొండో శతాబ్దం) నాటి నుంచి ఉందని పూజారులు చెప్పారు. అప్పట్లో నిత్యాన్నదానం జరిగేదట. ఒక శిధిలావస్థలో ఉన్న వంటశాల కొండ మీద గుడి పక్కనే వుంది.

మేము దేవుడి దర్శనం చేసుకొని కొండ దిగి వస్తుంటే ఈయన మాకోసం ఎదురు చూస్తూ కనిపించారు. ఏమని అడిగితే, ఆయన మధ్యాహ్నం మూడింటి వరకు ఉచిత అన్నదానం చేస్తారట, మేమొచ్చామని తెలుసుకొని, మాకు అన్నం పెట్టడానికి అక్కడ కాచుకు కూర్చుని ఉన్నారు. మేమేదో ఈయన మళ్ళీ డబ్బులు అడుగుతాడేమోనని అనుకుంటూ ఉండగానే, ఆయనే డబ్బులు ఏమీ అక్కర్లేదని, ఇది ఉచిత అన్నదానమని, వచ్చి భోజనం చేసి వెళ్ళమని చెప్పారు, కూడా తీసుకొని పోవడానికి స్కూటరులో.




మాకు ఇంకా నమ్మకం కలగలేదు. అయినా వెళ్ళి ఒకసారి చూద్దామని వెళ్ళాం. ఒక రేకుల షెడ్డులో, ఈయన, వారి భార్య, ఇంకా సహాయం చెయ్యడానికి ఒకరిద్దరు ఉన్నారు. మమ్మల్ని తీసుకొచ్చి, ప్లేట్లు ఇచ్చి భోజనం వడ్డించారు. మేము సుష్టుగా తిన్నాము. తింటునప్పుడు మాటల్లో ఆయన్ని అడిగాము, ఇదెందుకు చేస్తున్నారని.

కేవలం తోటి మనుషులకి సేవ చేయడం కోసం తన స్వంత ఖర్చు తో చేస్తున్నానని, తనకు ఇంతకు ముందు పదమూడెకరాల స్థలాలు, పొలాలు ఉండేవని, అవి అమ్మి ఈ అన్నదానం చేస్తున్నానని, ఇప్పుడు మూడెకరాలు మాత్రమే ఉందని, అయినా చేస్తూనే ఉంటానని అన్నారు. మాకు ఇది విని అస్సలు నమ్మడం కష్టంగా ఉంది. ఎప్పుడూ తమకోసం ఆస్తులు పెంచుకొని, చూసి లేదా చూపించుకొని గొప్పలు చెప్పుకొనే వాళ్ళనే చూశాం కాని ఇలాంటి మనిషిని చూడలేదు. తరచి, తరచి అడిగాము, ఎందుకని మీరు ఆస్తులు ఇలా కరిగించుకుంటున్నారని. మళ్ళీ, మళ్ళీ అదే సమాధానం: కేవలం ఇతరులకి సేవ చెయ్యడానికి మాత్రమే.

దైవ సేవ, మానవ సేవ. అంతే. ఇంకో ఆలోచన లేదు.

మాకు ఇంకా నమ్మకం కలగలేదు. డబ్బులు ఇవ్వబోయాము. ఆయన తీసుకోలేదు. ఆయన చెప్పిన కారణం? డబ్బులు తీసుకుంటే ఎక్కడ వ్యాపార ధోరణి వచ్చి, సేవ లో నాణ్యత తగ్గిపోతుందేమోనని భయం, చింత. డబ్బులు అనే దాన్ని పక్కన పెట్టేస్తే, మిగిలేది కేవలం ఉదారత్వం. పోనీ ఏ విధంగా సహాయపడగలం అనడిగాము. ఆయన ఏదీ వద్దన్నారు. చివరికి నొక్కి, నొక్కి అడిగితే, అతి కష్టం మీద ఆయన అడిగింది ఎవరైనా గుడికి వచ్చేటప్పుడు, పప్పులు, సాంబారు, రసం పొడర్లు తేవడం. అంతే. తన కోసం ఏదీ వద్దు.

ఆయన గురుంచి వివరాలు అడిగాము. చిన్నప్పుడే తల్లితండ్రులు పోతే, ఎవరో పురోహితుల ఇంట్లో పెరిగారట. వాళ్ళు పెట్టిన అన్నం తిని, అక్కడే చదువుకున్నారు కొంత వరకు. తరువాత వారి తాలూకా ఎవరికో ఆస్తులు వచ్చి, ఈయనకి వచ్చాయి. కొంత కాలం రకరకాల వ్యాపారం చేసి, చివరికి ఇలా సేవ చెయ్యడం మొదలుపెట్టారు మూడేళ్ళ కిందట. చిన్నప్పటి నుంచి ఆకలితో పెరిగారు కాబట్టి భోజనం విలువ తెలిసింది. సాధ్యమైనంతవరకు ఇతరులెవ్వరూ తనలా ఆకలితో ఉండకూడదని ఈ ఉచిత అన్నదానం మొదలెట్టారు. ఆయన భార్య కూడా ఆరోగ్యం సరిగా లేకపోయినా, కష్టపడి వీరికి సహాయం చేస్తున్నారు. పండగ సమయాల్లో దాదాపు పదిహేను లక్షలు ఖర్చవుతుందట..!

అసలు ఇలాంటి మహానుభావులు వుంటారని నమ్మడానికే టైం పట్టింది మాకు. పండగ పండక్కీ పదిహేను లక్షలు...మామూలు రోజుల్లో వేలల్లో ఖర్చు..అదీ తన స్వంత డబ్బుతో ముక్కూ మొహం తెలియని వాళ్ళకి అన్నం పెట్టడం ! ఆయన దగ్గరి నుంచి శెలవు తీసుకొని బయలుదేరాము.

ఇంతకు ముందు డొక్కా శీతమ్మ గారనేవారున్నారట (1841 - 1909). ఆవిడ అపర అన్నపూర్ణని, చాలా మందికి రోజూ అన్నదానాలు చేసేవారని, అలా 40 ఏళ్ళు చేసారని తెలిసింది. అప్పటి బ్రిటన్ చక్రవర్తి సత్కరించడానికి పిలిస్తే, సున్నితంగా తిరస్కరించిందట ఆవిడ. తనిచ్చే సేవకు ఎక్కడ ఆటంకం కలుగుతుందో నని.

అలాంటి వారిని మళ్ళీ చూస్తున్నాం. ఆయన గురుంచి అందరికీ తెలియడం అవసరం. మీకు వీలుంటే ఈయన గురించి అందరికీ చెప్పండి. మీరు ఈసారి విజయవాడ పరిసర ప్రాంతాలు వెళ్ళినప్పుడు, వీలు చూసుకుని, సురేష్ గారిని కలవండి. అమరావతి చుట్టు పక్కల వెళ్ళేవాళ్ళు చాలామంది ఈ ఉచిత అన్న దానానికి వస్తారట. ఇది ఆ ప్రాంతానికి వెళ్ళేవాళ్ళకి దొరికే కమ్మని భోజనం, చక్కని సౌకర్యం. ఆయనంతటి గొప్ప గుణం నాకు లేకపోయినా, ఆయన స్ఫూర్తినిచ్చారు.

ఆయన ఫోన్ నంబరు 9493920417.

# Our Proud Sponsors

**VTECH**

3525 H Ellicott Mills Dr,
Suite # 106, Ellicott City
MD 21043
Phone: 415-797-7219
Email: harsha@vtech-llc.com
http://www.vtech-llc.com

- ✓ Application Performance Improvement
- ✓ Risk Management
- ✓ Robustness of Application
- ✓ Scalability and Flexibility
- ✓ Budgetary Benefits
- ✓ Staff Augmentation

**KIDDIE ACADEMY®**
EDUCATIONAL CHILD CARE

**Mamatha Dasari**
9845 Greenbelt Rd, Lanham, MD 20706
Phone: 240-241-4925 | Cell: 443-765-8382
http://KiddieAcademy.com/lanham

**Y2 Academy**

8659 Baltimore National Pike,
Ellicott City, MD 21043
**Phone:** (443) 574 5249
**Email:** ellicottcity@y2academy.com
http://www.y2academy.com/

**Paradise Biryani Pointe**

6400 Baltimore National Pike
Catonsville, MD 21228
**Phone**: 410-747-0080

**Job Guaranteed QA Training**

BvENJ Technologies

- ✓ $500 Only
- ✓ Job Guaranteed
- ✓ QA Training Manual
- ✓ Automation (QTP)
- ✓ Selenium
- ✓ Mobile Testing

**BvenJ Technologies**

Class Room Training in Owings Mills and Ellicott City
Phone: (703) 786-6886
http://www.bvenjtechnologies.com

Chutney
Fine Indian Cuisine

**Chutney Indian Restaurant**

9400 Snowden River Pkwy, Columbia, MD 21045
Ph: 410-381-3600 | Fax: 410-381-1709
http://chutneymd.com

NRI Desi Charms

DESI CHARMS NRI

Classifieds and Vendor promotional website
**Phone:** 571-888-1800
**Email:** info@nridesicharms.com
https://www.nridesicharms.com

FREETOWN ANIMAL HOSPITAL

**Phone**: (410) 531-8070

**Hickory Ridge Village Center**, 6470
**Freetown Rd** # 240, **Columbia**, **MD** 21044
www.freetownanimalhospital.com

XITM
UNFOLD THE POWER OF EXCELLENCE
Phone: 877-525-9486
Email: contact@xprotege.com
http://www.xprotege.com/

OpenBox SOLUTIONS, INC.
2890 Carpenter Road, Suite# 2000
Ann Arbor, MI 48108
Phone: 734-975-1313
hr@OpenBoxSolutions.com
http://www.openboxsolutions.com

kw KELLERWILLIAMS. INTEGRITY
3290 North Ridge Rd, Ste. 150, Ellicott City, MD 21043
Kiran Kumar
REALTOR®
Office: 443-574-1600
Cell: 410-979-0856 • Fax: 443-574-1696
Email: kiran0506@yahoo.com
Each Office is Independently Owned and Operated



GODAVARI
Truly South Indian
Godavari
9011 Gaither Rd,Gaithersburg, MD 20877
Phone: 301-977-8600
Email: md@godavarius.com


Telligen Tech
Information Technology Services
✓ Data Warehousing
✓ Application Development
✓ Project Management
✓ Business Intelligence
✓ Identity and Access Management
Telligen Tech
2740 Airport Drive, Suite 190, Columbus OH 43219
Phone: (614) 934-1554 | Fax : (614) 934-1001
http://www.telligentech.com

SSRK TECHNOLOGIES
Phone: 443-330-2131
Email: hr@ssrktechnologies.com
http://www.ssrktechnologies.com

# TAM వంటిల్లు



## సగ్గుబియ్యం కిచిడి



- నూకల కొండల్

**కావలసిన పదార్థాలు:**

| | |
|---|---|
| సగ్గుబియ్యం | (1.5 కప్పులు) |
| వేరుశెనగ పప్పు | (0.25 కప్పు) |
| పచ్చి మిరపకాయలు | (5) |
| బంగాళ దుంప | (1) |
| నూనె | (3 టీస్పూన్స్) |
| కరివేపాకు | (2 రెబ్బలు) |
| జీలకర్ర | (1 టీస్పూను) |
| ఉప్పు | (తగినంత) |
| పసుపు | (1 టీస్పూను) |
| నిమ్మ రసం | (1 టీస్పూను) |
| కొత్తిమీర | (తగినంత) |



సగ్గుబియ్యం నీటితో 2 లేదా 3 సార్లు కడిగి ఒక కప్పు నీటిలో అరగంట నానబెట్టండి. సగ్గుబియ్యం గింజలు విడివిడిగా, తడిగా ఉండేట్లు చూసుకోండి.



వేరుశెనగ పప్పు వేయించండి



వేయించిన వేరుశెనగ పప్పును మిక్సీలో వేసి పొడి చెయ్యండి.



పచ్చి మిరపకాయలు తరిగి, కరివేపాకు, జీలకర్ర, నిమ్మ రసం ఒక పక్కన పెట్టుకొండి.



బంగాళ దుంపని తోలు తీసేసి చిన్న ముక్కలుగా తరగండి. పాన్లో నూనె వేసి వేడి చేయండి. నూనె వేడెక్కగానే అందులో జీలకర్ర, కరివేపాకు, పచ్చి మిరప కాయలు వేయండి. జీలకర్ర చిటపటలాడగానే అందులో కొంచెం బంగాళ దుంప ముక్కలు కలపండి.



బంగాళ దుంప ముక్కలు వేగే వరకు ఉంచండి.



తరువాత అందులో సగ్గుబియ్యం, వేరుశెనగపప్పు, పసుపు, ఉప్పు వేసి మళ్ళీ ఒక 5 నిముషాలు వేయించండి.




కొద్దిగా నీళ్ళు చల్లి, ఉప్పు, నిమ్మరసం తో కపపండి. ఇప్పుడు పొయ్యి మీద నుండి తీసి తినవచ్చు.



# TAM Patrika CROSSWORD
# October 2017

Please send your answers to tampatrika@tamaryland.org with-in 30 days after the release date of TAM Patrika.

- Answers received after 30-days of TAM Patrika release will not be considered.
- Participants must be of Telugu origin residing in Maryland, USA.
- Please encourage your kids to work on this.
- First 3 winners will be given a 10-dollar gift card each.
- Who ever sends the correct answers earlier to the above mentioned email address will be considered as winners.
- If no one answers all the questions correctly, winners will be decided based on most number of correct answers.
- TAM Patrika reserves the rights to select the winners.
- Any questions related to this can be sent to **tampatrika@tamaryland.org.**



**ACROSS:**

1. Big Boss Telugu Season-1 Runner Up (6)
4. Perfect (5)
5. A legendary creature (6)
7. Not Real (5)
10. Group of Singers (5)
11. Block (4)
12. Favor (4)

**DOWN:**

1. German automobile manufacturer (4)
2. Kind of Football (5)
3. Indian National Language (5)
6. Persea americana (7)
10. Short Note (4)
8. Enthusiastic (7)
9. Google Mobile OS (7)


Call: 443 620 DECO
SS EVENT DECORS
Affordability | Sensational | Eye-Popping Décor
Balloon, Fabric & Flower
Decorations for any Event
BIRTHDAY PARTIES
BABY SHOWERS
KIDS PARTIES
ANNIVERSARIES
WEDDINGS
BRIDAL SHOWERS
RECEPTIONS
COMMUNITY EVENTS
Contact us at : sseventdecors@gmail.com


BEST BRAINS
ABACUS ❖ MATH ❖ ENGLISH ❖ GK
Abacus
Maths
English
G.K
ROCKVILLE
301-744-0000
ELLICOTT CITY
410-698-1700
AS LOW AS $79 per month
GERMANTOWN
301-540-3330
OWINGS MILLS
410-324-3000
https://www.bestbrains.com


ISKCON of BALTIMORE
NEW KULINA GRAM DHAM
200 BLOOMSBURY AVE. CATONSVILLE, MD 21228
ISKCON BALTIMORE
ISKCON of BALTIMORE
NEW KULINA GRAM DHAM
200 BLOOMSBURY AVE. CATONSVILLE, MD 21228
ISKCON BALTIMORE


PerigonSoft
✓ IT Staffing
✓ Software Development
✓ Application Maintenance
✓ QA Testing
✓ Software Re-Engineering
✓ IT Training
PerigonSoft
10440 Little Patuxent Parkway, Suite 500, Columbia, MD 21044, USA
Phone: 410-864-8488 | Fax: 866-708-1242
Email: info@perigonsoft.com


TRIGINT SOLUTIONS
✓ IT Consulting
✓ Business Process Mgmt.
✓ IT Training
✓ Quality Assurance
TRIGINT Solutions
22D Montgomery Village Ave, Gaithersburg, MD 20879
Office: (240) 654-5757 | Fax: (410) 649-5261
Email : info@trigintsolutions.com
www.trigintsolutions.com


Phone: (301) 474-9600
BUSINESSINTEGRA
TOGETHER » IT IS DONE
6550 Rock Spring Dr #600,
Bethesda, MD 20817
www.businessintegra.com

# Our Proud Sponsors

PACE COMPUTER SOLUTIONS

- ✓ Oracle Applications Consulting
- ✓ SOA/BPM/Integration
- ✓ Enterprise Portal
- ✓ Information Management
- ✓ PeopleSoft Upgrade
- ✓ Health IT

**PACE Computer Solutions, Inc**

10500 Little Patuxent Pkwy, Suite # 310, Columbia, MD 21044
**Phone**: (443) 539-0290
**Fax** : (443) 539-0292
**Email**: info.us@pace-solutionsinc.com

SOFTRAMS

**SOFTRAMS, LLC**
www.softrams.com

- ➢ Portals
- ➢ Data Analytics
- ➢ Big Data Intake & Mining
- ➢ Analytics & App Development
- ➢ SOA & Systems Integration
- ➢ BPM

161 Fort Evans Road NE, Suite # 205, **Leesburg, VA** 20176
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

2520 Lord Baltimore Dr. Suite #H, **Windsor Mill, MD** 21244
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

POLAR

- ✓ Strategic Solutions
- ✓ Digital Technologies
- ✓ Business Intelligence
- ✓ Quality Assurance
- ✓ Staff Augmentation
- ✓ BPO Services

**POLAR IT**

6095 Marshalee Drive, Suite 250
Elkridge, MD 21075
Tel: (410)-981-9981
Fax: (410)-540-9909
E-mail: contactus@polarits.com

Estate Home Realty

estatehome.realty@gmail.com
240-200-4009

# EXECUTIVE COMMITTEE - CHAIRS


Rajasekhar Cherukuri
TAM Patrika


Rakesh Madhav
Cultural


Bhagath Yarlagadda
Food Committee


Sombabu Mullapudi
Membership Promotion


Vamshi Reddy Ingu
Public Relations


Kalyani Sunki Reddy
Event Management


Kotla Thippareddy
Sports


Kiran Talluri
Election


Swathi Ranga
Decoration/Stage


Prasad Cherekar
Social Media


Madhavi Kaipa
Financial Audit


Shyamala Tirunagari
Hospitality


Sujatha Srinivas
Holiday Camps


Janaki Bhogineni
Immigration


Apparao Pathuri
Education/Telugu


Smitha Bodepudi
Volunteering Services


Harish Kukatla
Team Square/Emergency


Raj Reddy Yaramala
By-laws


Kiran Kumar Chandra
Technology/Web


Srinadh Kandru
Facility Services


Kondal Nookala
Community Services


Srinivas Yalamanchili
Transportation Services


Vijay Aluru
Awards Committee


Vasavi Kaza
Business Networking


Udaya Mugada
Publicity / Marketing

# EXECUTIVE COMMITTEE

**TAM Patrika**

Naga Prasad Ganapaneni - Co-chair

**Cultural**

Anu Oruganti - Co-chair

**Food**

Jitendra Chivukula - Co-chair

**Membership Promotion**

Siva Vasireddy - Co-chair

**Public Relations**

Srinivas Raju Rudraraju – Co-chair

**Event Management**

Sainath Bandari - Co-chair

**Sports**

Mrudula Mallina – Co-chair

Ramakrishna Gangavarapu - Co-chair

Ramarao Tulluri - Co-chair

**Election**

Srinivas Pigilam - Co-chair

**Decoration/Stage**

Srujana Nadella - Co-chair

**Immigration**

Prasad Cherekar - Co-chair

**Education/Telugu promotion**

Swathi Kuditipudi – Co-chair

**Volunteering Services**

Chandra Chilamakurthy – Co-chair

Harsha Peramaneni – Co-chair

Ram Sista - Co-chair

**Community Services**

Bharath Vatti - Co-chair

**Facility Services**

Kishore Korrapati - Co-chair

**Transportation Services**

Vasu Putta - Co-chair

**Awards Committee**

Shafi Syed- Co-chair

# రచనలకు ఆహ్వానము

TAM పత్రిక గత సంచిక మీరు చదివి ఆనందించారు అని ఆశిస్తున్నాము
(http://www.tamaryland.org/tam-patrika-details.html).

ఇక నుంచి TAM పత్రికను ప్రతి మూడు నెలలకు ఒకసారి మీ ముందుకు తీసుకు రావాలని నిశ్చయించాము. దీనికి మీ అందరి సహకారం మేము కోరుకుంటున్నాము. ఔత్సాహిక రచయితలు, రచయిత్రులు మీ కలం కదిపి మీ ఆలోచనలు పంచుకోవడానికి TAM పత్రికను వేదిక చేసుకుంటారని మేము ఆశిస్తున్నాము.

మీకు వ్రాసే అలవాటు వున్నా..వ్రాయాలని మనసులో కోరిక వున్నా..TAM పత్రిక మిమ్ము వెన్నంటి ప్రోత్సహిస్తుంది. కింద పేర్కొన్న నియమాలు పాటిస్తూ, మీ ఆలోచనలు మాకు ఈ మెయిల్ ద్వారా tampatrika@tamaryland.org కు పంపించండి....తెలుగు భాష ఉన్నతికి తోడ్పడండి.

1) అమెరికాలో తెలుగు ప్రజల రోజు వారీ జీవితంలో ప్రతిబింబించే సమస్యలను స్పృశిస్తూ, వాటికి మీకు తోచిన పరిష్కారాలు సూచిస్తూ ఉండేవీ, చక్కటి తెలుగు హాస్యంతో కూడినవి, తెలుగు మహనీయుల జీవిత చరిత్రల గురించినవి, తెలుగు భాష ఉన్నతిని కోరుతూ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రోత్సాహం అందించేలా ఉండే వాటికి ప్రాధాన్యత ఇవ్వబడును.

2) మీరు వ్రాసే విషయాలు ఎవరికీ ఇబ్బంది కలిగించకూడదు. అందరి మనోభావాలను గౌరవించేలా వుండాలి. ఏ కులాలను, మతాలను కించపరిచేలా ఉండకూడదు.

3) మీరు మాకు పంపే ఆర్టికల్స్ మీ సొంతం అని హామీ పత్రం జతపరచాలి. ఇతరుల నుంచి స్ఫూర్తి పొంది వ్రాసే వాటికి references ఇవ్వాలి.

4) మీరు వ్రాసేవి తెలుగులో ఉంటే మంచిది. తెలుగు టైపింగ్ కొరకు www.lekhini.org లేదా మరే ఇతర online టైప్ రైటర్ సదుపాయం ఉపయోగించుకోండి. చేతి వ్రాతతో పంపే వారు చక్కటి దస్తూరితో వ్రాసి స్కాన్ చేసి పంపగలరని మనవి.

5) TAM పత్రిక ప్రతి మూడు నెలలకు ఒకసారి మొదటి తారీఖున వెలువడుతుంది. మీ అమూల్యమయిన ఆర్టికల్స్/కథలు/కవితలు మాకు 15 రోజుల ముందుగా అందేట్లు చూడండి.

6) మీ ఆర్టికల్స్ ప్రచురణకు స్వీకరించబడితే మీకు ఈ మెయిల్ ద్వారా తెలియజేయబడుతుంది.

7) ప్రచురణ తుది నిర్ణయం సంపాదకులదే. ఏ కారణం చేతనయినా మీరు పంపిన ఆర్టికల్స్/కథలు/కవితలు మీరు కోరుకున్న సంచికలో మేము ప్రచురించలేకపోయిన ఎడల, తదుపరి సంచికలో ప్రచురించే ప్రయత్నం చేస్తాము.

ఈ మెయిల్: tampatrika@tamaryland.org
TAM పత్రిక వెలువడు నెలలు (January, April, July, October)

**తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్**